www.prajavinikidi.com

RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు

జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి

8978701613,7013016545

సంపుటి - 3 సంచిక -264 సోమవారం 29 డిసెంబర్ 2025 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజీలు -8 వెల - 3/- 

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

# సుపరిపాలనంటే రామరాజ్యమే

- అయోధ్యలో శ్రీరాముడిని దర్శించుకున్న సీఎం చంద్రబాబు
- యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ పాలనపై ప్రశంసలు
- 2047 వికసిత్ భారత్ లక్ష్యంలో యూపీ, బీహార్ కూడా కీలకమన్న చంద్రబాబు





**అయోధ్యడిసెంబర్28ప్రజావినికిడి,:**
ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదివారం నాడు అయోధ్యలో పర్యటించారు. శ్రీరామ జన్మభూమి క్షేత్రాన్ని సందర్శించి, బాలరాముడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సుపరిపాలనకు రామరాజ్యమే బెంచ్‌మార్క్ అని అన్నారు. మంచి పరిపాలనను ఎప్పుడూ రామరాజ్యంతోనే పోలుస్తామని పేర్కొన్నారు.

అనంతరం మీడియాతో మాట్లాడిన చంద్రబాబు, అయోధ్యలో నిర్మించిన రామమందిరం దేశ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని వ్యాఖ్యానించారు. ఎన్నో ఏళ్ల వివాదాల అనంతరం ఆలయం నిర్మితం కావడంతో దేశ ప్రజల కల సాకారమైందన్నారు. ఆలయ నిర్మాణంతో పాటు, ఉత్తరప్రదేశ్‌లో మంచి పాలన అందిస్తున్న ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్‌ను ఆయన అభినందించారుమిగతా 2లో...

# సముద్ర గర్భంలో సాహస యాత్ర

- ఐఎన్ఎస్ వాఘ్‌షీర్ సబ్ మెరైన్ లో ద్రౌపది ముర్ము
- కర్ణాటకలోని కార్వార్ నేవల్ బేస్ నుంచి ఈ యాత్ర
- కలాం తర్వాత జలాంతర్గామిలో పర్యటించిన రెండో రాష్ట్రపతిగా రికార్డు



న్యూఢిల్లీ:
**డిసెంబర్28 ప్రజావినికిడి,:**
భారత త్రివిధ దళాల సర్వోన్నత అధిపతి, రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఒక చారిత్రాత్మక ఘట్టానికి శ్రీకారం చుట్టారు. ఆదివారం కర్ణాటకలోని కార్వార్ నేవల్ బేస్ నుంచి భారత నావికాదళానికి చెందిన స్వదేశీ జలాంతర్గామి ఐఎన్ఎస్ వాగ్‌షీర్‌లో ఆమె ప్రయాణించారు. సముద్ర గర్భంలోకి వెళ్లి సబ్ మెరైన్ పనితీరును, భారత నావికాదళ సామర్థ్యాన్ని ప్రత్యక్షంగా తెలుసుకున్నారు. ఈ అరుదైన ఘనత సాధించిన రెండో భారత రాష్ట్రపతిగా ద్రౌపది ముర్ము రికార్డు సృష్టించారు. మిగతా 2లో...

## జనవరి 3న కొండగట్టు అంజన్న ఆలయానికి పవన్ కల్యాణ్

- ఆలయం వద్ద భారీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయనున్న పవన్ కల్యాణ్
- దీక్షా విరమణ మండపం, భారీ సత్రాల నిర్మాణాలకు భూమిపూజ చేయనున్న పవన్
- టీటీడీ నిధులు రూ.35.19 కోట్లతో అభివృద్ధి పనులు



2లో.

# యువశక్తే మన బలం

## 129వ మన్ కీ బాత్లో ప్రధాని మోదీ

- దేశ భద్రతలో రాజీ పడబోం
- స్వదేశీ ఉత్పత్తులపై పెరిగిన ఆసక్తి
- అగ్రకల్చర్, ఫిట్నెస్ అంశాల్లో ఆవిష్కరణలు
- నూతన సంకల్పంతో 2026లోకి వెళ్తున్నాం



న్యూఢిల్లీ, **డిసెంబర్28ప్రజావినికిడి,:**
ఈ ఏడాది భారత్ ఎన్నో ఘన విజయాలు సాధించిందని ప్రధాని మోదీ అన్నారు. 'ఆపరే షన్ సిందూర్' ప్రతి భారతీయుడికి గర్వకారణంగా నిలిచిందని, నేటి భారత్ తన భద్రత విషయంలో రాజీ పడబోదని ప్రపంచానికి స్పష్టం చేసిందని పేర్కొన్నారు. మన్ కీ బాత్ 129వ కార్యక్రమంలో భాగంగా దేశ ప్రజల్ని ఉద్దేశించి ప్రధాని మాట్లాడారు.మిగతా 2లో...

# బీఆర్ఎస్ లో ఉత్సాహం

- అసెంబ్లీ సమావేశాలకు హాజరుకానున్న కేసీఆర్
- పాలమూరు-రంగారెడ్డి పథకంపై పోరాటానికి సిద్ధం కావాలని నేతలకు పిలుపు
- ప్రభుత్వ ఎజెండాను బట్టి వ్యూహం రచించాలని పార్టీ నేతలకు సూచన



2లో.

## హాదీ హంతకులు భారత్‌కు రాలేదు...

### బంగ్లాదేశ్ ప్రచారాన్ని ఖండించిన బీఎస్ఎఫ్

బంగ్లాదేశ్ విద్యార్థి నేత హత్య కేసులో నిందితులు భారత్‌లో ఉన్నారన్న ఆరోపణలు



2లో.

# అన్ని అంశాలపై సంసిద్ధంగా ఉండండి

## శాసనసభ సమావేశాలు ప్రారంభంకానున్న నేపథ్యంలో సీఎం రేవంత్‌రెడ్డి

హైదరాబాద్: **డిసెంబర్28( రిపబ్లిక్ న్యూస్)**
అన్ని అంశాలపై సంసిద్ధంగా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం తెలంగాణలో శాసనసభ సమావేశాలు ప్రారంభంకానున్న నేపథ్యంలో సీఎం రేవంత్‌రెడ్డి నీటిపారుదల శాఖ అంశాలపై ఆదివారం తన నివాసంలో సమీక్ష నిర్వహించారు. మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డితో పాటు నీటి పారుదల శాఖకు చెందిన అధికారులు ఈ సమీక్షలో పాల్గొన్నారు. నదీ జలాలు, ప్రాజెక్టులకు సంబంధించిన అంశాలపై వారు విస్తృతంగా చర్చించారు. నదీ జలాల్లో వాటా, ఏపీతో వివాదాలు, బీఆర్ఎస్ హయాంలో అనుసరించిన విధానాలు, తీసుకున్న నిర్ణయాలు, మిగతా 2లో...



# మేం వస్తే ఆ భూములు వెనక్కి తీసుకుంటాం


- తెలంగాణలో రూ.5 లక్షల కోట్ల విలువైన భూ కుంభకోణం జరుగుతోందని కేటీఆర్ ఆరోపణ
- 9,300 ఎకరాల పారిశ్రామిక భూములను ప్రైవేటుకు కట్టబెడుతున్నారని విమర్శ
- ఉద్యోగాల కోసం కేటాయించిన భూములను అమ్మే హక్కు ప్రభుత్వానికి లేదన్న కేటీఆర్
- తాము అధికారంలోకి వస్తే ఆ భూములను వెనక్కి తీసుకుంటామని హెచ్చరిక



2లో.

## ఏపీలో ఐదుగురు సీనియర్ ఐఏఎస్‌లకు పదోన్నతులు

- 2010 బ్యాచ్ అధికారులకు ప్రభుత్వ కార్యదర్శి హోదా
- కార్మిక శాఖ కమిషనర్‌గా గంధం చంద్రుడుకు కొత్త బాధ్యతలు
- జనవరి 1, 2026 నుంచి అమల్లోకి రానున్న ఉత్తర్వులు





**అమరావతి డిసెంబర్28ప్రజావినికిడి,:**
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రంలో పనిచేస్తున్న ఐదుగురు సీనియర్ ఐఏఎస్ అధికారులకు పదోన్నతి కల్పించింది. 2010 బ్యాచ్‌కు చెందిన ఈ అధికారులకు ప్రభుత్వ కార్యదర్శి హోదాకు సమానమైన సూపర్ టైమ్ స్కేల్ (పే మ్యాట్రిక్స్ లెవల్-14) ఇస్తూ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ జీవో జారీ చేశారు. ఈ పదోన్నతులు 2026 జనవరి 1వ తేదీ నుంచి అమల్లోకి రానున్నాయి.

ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం పదోన్నతి పొందిన వారిలో చదలవాడ నాగరాణి, డాక్టర్ నారాయణ భరత్ గుప్తా,మిగతా 2లో...

# సముద్ర గర్భంలో సాహస యాత్ర

(మొదటి పేజీ తరువాయి)

గతంలో 2006లో దివంగత రాష్ట్రపతి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జలాంతర్గామిలో ప్రయాణించారు.

ఆదివారం ఉదయం కార్వార్ నౌకాదళ స్థావరానికి చేరుకున్న రాష్ట్రపతికి, నౌకాదళ చీఫ్ అడ్మిరల్ దినేష్ కె. త్రిపాఠి స్వాగతం పలికారు. అనంతరం ఆమె నావికాదళ యూనిఫాం ధరించి సబ్ మెరైన్‌లోకి ప్రవేశించారు. యాత్ర సందర్భంగా అధికారులు జలాంతర్గామి యొక్క సాంకేతిక నైపుణ్యం, నిఘా వ్యవస్థ, పోరాట సామర్థ్యాలను ఆమెకు వివరించారు. సిబ్బందితో మాట్లాడిన రాష్ట్రపతి, వారి అంకితభావం, నిబద్ధతను ప్రశంసించారు.'ఆత్మనిర్భర్ భారత్' స్ఫూర్తితో దేశీయంగా నిర్మించిన ప్రాజెక్ట్ 75లో భాగంగా రూపొందించిన ఆరవ, చివరి సబ్ మెరైన్ ఐఎన్ఎస్ వాగ్‌షీర్. అత్యాధునిక స్టెల్త్ టెక్నాలజీతో, ప్రపంచంలోనే అత్యంత నిశ్శబ్దంగా పనిచేసే డీజిల్-ఎలక్ట్రిక్ జలాంతర్గాములలో ఇది ఒకటి. శత్రు నౌకలను, జలాంతర్గాములను నాశనం చేయగల టార్పెడోలు, క్షిపణులతో ఇది సన్నద్ధమై ఉంది.ఈ యాత్ర అనంతరం రాష్ట్రపతి కార్యాలయం ఒక



ప్రకటన విడుదల చేసింది. "ఐఎన్ఎస్ వాగ్‌షీర్ భారత నావికాదళ వృత్తి నైపుణ్యానికి, పోరాట సంసిద్ధతకు, జాతీయ భద్రత పట్ల వారి నిబద్ధతకు నిలువుటద్దం" అని రాష్ట్రపతి కొనియాడారు. ఇప్పటికే సుఖోయ్-30 ఎంకేఐ, రఫేల్ యుద్ధ విమానాల్లో ప్రయాణించిన మూర్ము, ఇప్పుడు సబ్ మెరైన్‌లో యాత్ర పూర్తిచేసి సాయుధ దళాల మనోధైర్యాన్ని మరింత పెంచారు. ఈ పర్యటన హిందూ మహాసముద్రంలో భారత వ్యూహాత్మక సామర్థ్యాన్ని ప్రపంచానికి చాటిచెప్పింది.



# జనవరి 3న కొండగట్టు అంజన్న ఆలయానికి పవన్ కల్యాణ్

**ఆలయం వద్ద భారీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయనున్న పవన్ కల్యాణ్**

**దీక్షా విరమణ మండపం, భారీ సత్రాల నిర్మాణాలకు భూమిపూజ చేయనున్న పవన్**

**టీటీడీ నిధులు రూ.35.19 కోట్లతో అభివృద్ధి పనులు**

**అమరావతి డిసెంబర్28ప్రజావినికిడి,:**

తెలంగాణలోని ప్రసిద్ధ ఆధ్యాత్మిక క్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి ఆలయాన్ని జనసేన అధినేత, ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ త్వరలో సందర్శించనున్నారు. 2026 జనవరి 3వ తేదీ శనివారం ఆయన కొండగట్టును సందర్శించనుండటంతో ఈ పర్యటన రాజకీయంగా, ఆధ్యాత్మికంగా ప్రాధాన్యతను సంతరించుకుంది.ఈ పర్యటన సందర్భంగా ఆలయ అభివృద్ధికి సంబంధించి కీలక కార్యక్రమాల్లో పవన్ కల్యాణ్ పాల్గొననున్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) బోర్డు ఆధ్వర్యంలో కొండగట్టు అంజన్న భక్తుల సౌకర్యార్థం చేపట్టనున్న భారీ నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేయనున్నారు. ప్రధానంగా హనుమాన్ దీక్షలు చేపట్టే వేలాది మంది భక్తులకు ఉపయోగపడే విధంగా దీక్షా విరమణ మండపం, ఆధునిక వసతులతో కూడిన సత్రం నిర్మాణానికి పవన్ కల్యాణ్ భూమిపూజ చేయనున్నారు.ఈ అభివృద్ధి పనులను టీటీడీ బోర్డు ఎంతో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టింది. సుమారు రూ.35.19 కోట్ల వ్యయంతో ఈ ప్రాజెక్టులు అమలు చేయనున్నారు. ఇందులో భాగంగా ఒకేసారి 2 వేల మంది భక్తులు దీక్షా విరమణ చేసేలా విశాలమైన మండపాన్ని నిర్మించనున్నారు. అలాగే, దూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తుల కోసం 96 గదులతో కూడిన భారీ సత్రాన్ని కూడా ఏర్పాటు చేయనున్నారు. ఈ నిర్మాణాలు కొండగట్టు ఆలయ చరిత్రలో భక్తుల సౌకర్యాల పరంగా కీలక మైలురాయిగా నిలవనున్నాయి.

పవన్ కల్యాణ్ తన రాజకీయ ప్రస్థానంలో కీలక నిర్ణయాల ముందు కొండగట్టు అంజన్నను దర్శించుకోవడం ఆనవాయితీగా వస్తోంది. గతంలో కొండగట్టు అంజన్నను దర్శించుకున్న సమయంలో పవన్ కల్యాణ్ కు భక్తులు సమస్యలు విన్నవించారు. ఆ నేపథ్యంలో టీటీడీ నిధుల ద్వారా ఇక్కడ సౌకర్యాల ఏర్పాటునకు హామీ ఇచ్చారు. టీటీడీ ద్వారా పవన్ నిధులు మంజూరు చేయించారు. ఇప్పుడు ఏపీ ఉపముఖ్యమంత్రి హోదాలో, టీటీడీ భాగస్వామ్యంతో జరుగుతున్న ఈ అభివృద్ధి కార్యక్రమానికి ఆయన హాజరవడం ప్రత్యేక ప్రాధాన్యతను సంతరించుకుంది.పవన్ కల్యాణ్ పర్యటనను దృష్టిలో ఉంచుకుని ఆలయ అధికారులు, జనసేన కార్యకర్తలు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ క్రమంలో జగిత్యాల జిల్లా పోలీసులు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లకు సిద్ధమవుతున్నారు.

# యువశక్తే మన బలం

(మొదటి పేజీ తరువాయి)

ఈ ఏడాది ప్రారంభంలో మహా కుంభమేళాకు కోట్లాదిమంది తరలివచ్చారని, ఆ సంఖ్యను చూసి ప్రపంచం ఆశ్చర్యపోయిందని పేర్కొన్నారు. దేశ ప్రజలు స్వదేశీ ఉత్పత్తుల పట్ల కూడా గొప్ప ఉత్సాహాన్ని చూపించారని చెప్పారు. అంతరిక్షయానంతో శుభాంశు శుక్లా దేశకీ ర్తిని మరింత పెంచారని కొనియాడారు. యువశక్తేభారత ప్రధాన బలమని స్టార్టప్, అగ్రిక ల్చర్, ఫిట్నెస్ అంశాల్లో యువత ఆవిష్కరణలు బాగున్నాయని ప్రధాని చెప్పారు. ప్రపంచవ్యాప్తంగా వస్తున్న సరికొత్త టెక్నాలజీ, ఆవిష్కరణలను అందిపుచ్చుకోవాలని మోదీ సూచించారు. క్రీడల్లో భారత్ ఈ ఏడాది మంచి విజయాలు సాధించినట్టు తెలిపారు. నూతన సంకల్పం, లక్ష్యాలతో 2026లోకి వెళ్తున్నట్లు ప్రధాని మోదీ చెప్పారు.

**నరసాపురం లేస్ క్రాఫ్ట్ పై ప్రధాని మోదీ ప్రశంసలు...**

ఆంధ్రప్రదేశ్‌కు చెందిన నరసాపురం లేస్ క్రాఫ్ట్ (కుట్లు అల్లికల కళ)పై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రశంసలు కురిపించారు. ఆదివారం ప్రసారమైన తన 'మన్ కీ బాత్' కార్యక్రమంలో ఆయన ఈ కళ యొక్క ప్రాముఖ్యతను ప్రత్యేకంగా ప్రస్తావించారు. ప్రధాని ప్రశంసలపై ముఖ్యమంత్రి చంద్రబాబు హర్షం వ్యక్తం చేస్తూ, ఆయనకు ధన్యవాదాలు తెలిపారు.

ఈ మేరకు సీఎం చంద్రబాబు ఎక్స్ వేదికగా స్పందించారు. "నరసాపురం లేస్ కళను ప్రశంసించినందుకు ప్రధాని మోదీ గారికి ధన్యవాదాలు. తరతరాలుగా కుటుంబాలు, సంఘాలు కాపాడుకుంటున్న అనేక సంప్రదాయ కళలకు ఆంధ్రప్రదేశ్ నిలయం. నరసాపురంలో పుట్టిన క్రోచెట్ లేస్ తయారీ అటువంటి అద్భుతమైన కళారూపం" అని పేర్కొన్నారు.

ఈ కళను కాపాడటమే కాకుండా, ప్రపంచానికి పరిచయం చేస్తున్న మహిళల నైపుణ్యాన్ని, అంకితభావాన్ని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని తెలిపారు. ఈ కళకు, కళాకారులకు ప్రభుత్వం పూర్తి మద్దతు ఇస్తుందని హామీ ఇచ్చారు.

అంతకుముందు తన ప్రసంగంలో ప్రధాని మోదీ, సంప్రదాయ కళలు సమాజానికి సాధికారత కల్పించడంతో పాటు ఆర్థిక ప్రగతికి ముఖ్యమైన సాధనంగా నిలుస్తాయని అన్నారు. "ఆంధ్రప్రదేశ్‌లోని నరసాపురం లేస్ కళ ఇప్పుడు దేశవ్యాప్తంగా గుర్తింపు పొందుతోంది. తరతరాలుగా ఈ కళ మహిళల చేతుల్లోనే భద్రంగా ఉంది" అని కొనియాడారు.

ఈ కళను ప్రోత్సహించడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, నాబార్డ్ కలిసి పనిచేస్తున్నాయని, కళాకారులకు నైపుణ్య శిక్షణ అందిస్తున్నాయని ప్రధాని వివరించారు. నరసాపురం లేస్‌కు జీఐ ట్యాగ్ కూడా లభించిందని గుర్తుచేశారు. దీని ద్వారా 500కు పైగా ఉత్పత్తులు తయారవుతున్నాయని, 250 గ్రామాల్లో దాదాపు లక్ష మంది మహిళలు ఉపాధి పొందుతున్నారని ప్రధాని తన ప్రసంగంలో పేర్కొన్నారు.

# హాదీ హంతకులు భారత్‌కు రాలేదు...

## బంగ్లాదేశ్ ప్రచారాన్ని ఖండించిన బీఎస్ఎఫ్

**బంగ్లాదేశ్ విద్యార్థి నేత హత్య కేసులో నిందితులు భారత్‌లో ఉన్నారన్న ఆరోపణలు**

**ఈ ఆరోపణలను తీవ్రంగా ఖండించిన బీఎస్ఎఫ్, మేఘాలయ పోలీసులు**

**సరిహద్దు దాటి ఎవరూ దేశంలోకి ప్రవేశించలేదని స్పష్టం చేసిన బీఎస్ఎఫ్**

**నిందితులు రాష్ట్రంలోకి రాలేదు, ఎవరినీ అరెస్టు చేయలేదన్న మేఘాలయ పోలీసులు**

**భారత్‌పై తప్పుడు ప్రచారం జరుగుతోందన్న భద్రతా బలగాలు**

న్యూఢిల్లీ, **డిసెంబర్28ప్రజావినికిడి,:**

బంగ్లాదేశ్‌లో సంచలనం సృష్టించిన విద్యార్థి నేత షరీఫ్ ఉస్మాన్ హాదీ హత్య కేసులో ప్రధాన నిందితులు భారత్‌కు పారిపోయారంటూ వస్తున్న ఆరోపణలను భారత సరిహద్దు భద్రతా దళం (బీఎస్ఎఫ్), మేఘాలయ పోలీసు విభాగం తీవ్రంగా ఖండించాయి. ఢాకా మెట్రోపాలిటన్ పోలీసులు చేసిన ఈ ప్రకటనలో ఎలాంటి వాస్తవం లేదని స్పష్టం చేశాయి.ఈ





విషయంపై బీఎస్ఎఫ్ (మేఘాలయ ఫ్రంటియర్) అధికారులు స్పందిస్తూ, అంతర్జాతీయ సరిహద్దు నుంచి నిందితులు భారత్‌లోకి ప్రవేశించినట్లు తమ వద్ద ఎలాంటి ఆధారాలు లేవని తెలిపారు. సరిహద్దుల్లో తమ బలగాలు నిరంతరం అప్రమత్తంగా ఉంటాయని, ప్రజలను తప్పుదోవ పట్టించేందుకే పొరుగు దేశం ఇలాంటి నిరాధార ఆరోపణలు చేస్తోందని వారు మండిపడ్డారు.

అదేవిధంగా, బంగ్లాదేశ్ పోలీసులు, అక్కడి మీడియా చేస్తున్న ప్రచారంలో నిజం లేదని మేఘాలయ పోలీసులు కూడా తేల్చిచెప్పారు. ఈ కేసుతో సంబంధం ఉన్న నిందితులు ఫైసల్ కరీం మసూద్, ఆలంగీర్ షేక్‌లు తమ రాష్ట్రంలోకి ప్రవేశించలేదని, ఈ వ్యవహారంలో తాము ఎవరినీ అరెస్టు చేయలేదని వివరించారు. భారత్‌లో గందరగోళం సృష్టించేందుకు బంగ్లాదేశ్ మీడియా ఉద్దేశపూర్వకంగా కల్పిత కథనాలను ప్రచారం చేస్తోందని ఆరోపించారు.

కాగా, హాదీ హత్య కేసు నిందితులు భారత్‌కు పారిపోయారని, వారికి సహకరించిన కొందరు భారతీయులను మేఘాలయ పోలీసులు అరెస్టు చేశారని ఢాకా పోలీసులు ఆదివారం జరిగిన మీడియా సమావేశంలో వెల్లడించినట్లు బంగ్లాదేశ్ మీడియాలో వార్తలు వచ్చాయి. అయితే ఈ వార్తలను భారత అధికారులు ముక్తకంఠంతో ఖండించారు.

# సుపరిపాలనంటే రామరాజ్యమే

(మొదటి పేజీ తరువాయి)

దేశంలోని ఇతర దేవాలయాలకు అయోధ్య రామాలయం ఒక మార్గదర్శిగా నిలవాలని ఆకాంక్షించారు. 2047 నాటికి వికసిత్ భారత్ లక్ష్యాన్ని చేరుకోవడంలో ఉత్తరప్రదేశ్, బీహార్ వంటి రాష్ట్రాలు కూడా కీలక పాత్ర పోషించాలన్నారు. సాంకేతికంగా దూసుకెళుతున్న భారత్‌ను ఎవరూ ఆపలేరని స్పష్టం చేశారు.తన పర్యటన అనంతరం చంద్రబాబు 'ఎక్స్' వేదికగా స్పందించారు. "శ్రీరాముడు పాటించిన విలువలు కాలాతీతమైనవి, సుపరిపాలనకు నిరంతరం మార్గదర్శకంగా నిలుస్తాయి. అయోధ్యలో శ్రీరామ దర్శనం నాకు నూతన శక్తిని ఇచ్చింది" అని తన పోస్టులో పేర్కొన్నారు.

# మేం వస్తే ఆ భూములు వెనక్కి తీసుకుంటాం

హైదరాబాద్: **డిసెంబర్28ప్రజావినికిడి,:**

తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం రూ.5 లక్షల కోట్ల విలువైన 9,300 ఎకరాల పారిశ్రామిక భూములను అమ్మేస్తోందంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు మరోసారి తీవ్ర స్థాయిలో ఆరోపణలు చేశారు. ఈ భూములను ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టేందుకు ప్రభుత్వం భారీ కుంభకోణానికి పాల్పడుతోందని ఆయన విమర్శించారు.కర్ణాటకలోని అత్తిబెలెలో ఇన్ఫోసిస్‌కు చెందిన విలువైన భూమిని పురవంకర సంస్థకు రూ.250 కోట్లకు అమ్మడంపై కాంగ్రెస్ ఎంపీ కార్తీ చిదంబరం చేసిన ఓ ట్వీట్‌పై కేటీఆర్ స్పందించారు. రాయితీపై పొందిన భూమిని నిర్దిష్ట ప్రయోజనానికి వాడనప్పుడు, దానిని వాణిజ్య ధరకు అమ్ముకునే హక్కు ఇన్ఫోసిస్‌కు లేదని, దాన్ని ప్రభుత్వానికి తిరిగి ఇచ్చేయాలని కార్తీ చిదంబరం పేర్కొన్నారు.ఈ వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ కేటీఆర్ తెలంగాణ ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. "తెలంగాణలోనూ అదే డిమాండ్ చేస్తున్నాం. ఉద్యోగాల కల్పన వంటి ప్రత్యేక ప్రయోజనాల కోసం రాయితీలపై ఇచ్చిన భూములను అమ్మి, బంధువులకు లబ్ధి చేకూర్చే హక్కు ప్రభుత్వానికి లేదు. ఆ భూములను ప్రభుత్వానికి అప్పగించి ప్రజల అవసరాలకు వాడాలి. పాఠశాలలు, ఆసుపత్రులు, పేదలకు ఇళ్లు, పార్కులు, బస్ స్టాండ్లు, పార్కింగ్ కోసం ఆ స్థలాలు అవసరం" అని కేటీఆర్ 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. 'హైదరాబాద్ ఇండస్ట్రియల్ ల్యాండ్ ట్రాన్స్‌ఫర్మేషన్ పాలసీ' పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం ఈ కుంభకోణానికి తెరలేపిందని కేటీఆర్ ఆరోపించారు. మార్కెట్‌లో గజం లక్ష రూపాయలు పలికే భూమిని కేవలం రూ.4,000కే ప్రైవేటు వ్యక్తులకు కట్టబెడుతున్నారని విమర్శించారు. ప్రభుత్వం చేస్తున్న ఈ 'సేల్ ఆఫర్' చూసి మోసపోవద్దని రియల్ ఎస్టేట్ డెవలపర్లను హెచ్చరించిన కేటీఆర్, బీఆర్ఎస్ తిరిగి అధికారంలోకి రాగానే ఆ భూములను వెనక్కి తీసుకుంటుందని స్పష్టం చేశారు.

# ఏపీలో ఐదుగురు సీనియర్ ఐఏఎస్‌లకు పదోన్నతులు

(మొదటి పేజీ తరువాయి)

ఆమ్రపాలి కాట, జె. నివాస్, గంధం చంద్రుడు ఉన్నారు. పరిపాలనలో భాగంగా చేపట్టే సాధారణ ప్రక్రియలోనే ఈ పదోన్నతులు కల్పించినట్లు ప్రభుత్వం పేర్కొంది.పదోన్నతి పొందినప్పటికీ కొందరు అధికారులు తమ పాత పోస్టుల్లోనే కొనసాగనున్నారు. పశ్చిమ గోదావరి జిల్లా కలెక్టర్‌గా చదలవాడ నాగరాణి, ఏపీ పర్యాటక అభివృద్ధి సంస్థ వీసీ, ఎండీగా ఆమ్రపాలి కాట తమ ప్రస్తుత బాధ్యతల్లోనే కొనసాగుతారు. డాక్టర్ నారాయణ భరత్ గుప్తా పదవిని కమిషనర్ ఆఫ్ కాలేజియేట్ ఎడ్యుకేషన్‌గా పునర్వ్యవస్థీకరించారు.గంధం చంద్రుడుకు కార్మిక శాఖ కమిషనర్‌గా ప్రభుత్వం కొత్త బాధ్యతలు అప్పగించింది. ఇప్పటివరకు ఆ పోస్టులో పూర్తి అదనపు బాధ్యతలు నిర్వర్తిస్తున్న ఎం.వి. శేషగిరి బాబు నుంచి ఆయన బాధ్యతలు స్వీకరిస్తారు. జె. నివాస్‌కు సూపర్ టైమ్ స్కేల్ పదోన్నతి కల్పించగా, ఆయనకు కేటాయించే పోస్టింగ్‌పై త్వరలో ఉత్తర్వులు వెలువడనున్నాయి. అవసరమైన చోట పోస్టుల అప్‌గ్రేడేషన్, కేడర్ సమానత్వం కోసం ప్రత్యేక ఉత్తర్వులు జారీ చేస్తామని సీఎస్ విజయానంద్ తెలిపారు.

# అన్ని అంశాలపై సంసిద్ధంగా ఉండండి

(మొదటి పేజీ తరువాయి)

తదితర అంశాలపై సీఎం ఆరా తీశారు. పాలమూరు- రంగారెడ్డి ఎత్తిపోతలకు సంబంధించిన అంశాలపై ప్రత్యేకంగా సమీక్షించారు. సమావేశాల్లో ప్రాజెక్టుకు సంబంధించిన అంశాలు ప్రధానంగా చర్చకు వచ్చే అవకాశం ఉన్న తరుణంలో అందుకు సంబంధించిన అన్ని అంశాలపై దృష్టి సారించారు. ప్రాజెక్టు ప్రతిపాదించినప్పటి నుంచి పరిణామాలు, బీఆర్ఎస్ హయాంలో నిర్ణయాలు, పురోగతి, గత రెండేళ్లుగా పనులు ఇలా అన్ని వివరాలు తీసుకున్నారు. సాగునీటి ప్రాజెక్టులపై గురువారం ప్రజాభవన్‌లో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఇవ్వనున్న ప్రజెంటేషన్‌కు సంబంధించి కూడా చర్చ జరిగినట్లు తెలిసింది.

# బీఆర్ఎస్ లో ఉత్సాహం


## అసెంబ్లీ సమావేశాలకు హాజరుకానున్న కేసీఆర్

హైదరాబాద్: **డిసెంబర్28ప్రజావినికిడి,:**

తెలంగాణ అసెంబ్లీ సమావేశాలకు బీఆర్ఎస్ అధినేత, ప్రతిపక్ష నాయకుడు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (కేసీఆర్) హాజరుకానున్నారు.నేటి (డిసెంబరు 29) నుంచి జరగనున్న ఈ సమావేశాలకు తాను హాజరవుతున్నట్లు పార్టీ నేతలతో కేసీఆర్ స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో ఆయన ఆదివారం సాయంత్రం ఎర్రవల్లిలోని తన ఫాంహౌస్ నుంచి హైదరాబాద్‌లోని నంది నగర్ నివాసానికి చేరుకున్నారు.అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో పార్టీ అనుసరించాల్సిన వ్యూహాలపై కేసీఆర్ పార్టీ నేతలకు దిశానిర్దేశం చేశారు. అధికార కాంగ్రెస్ పార్టీ ఏ ఎజెండాతో ముందుకు వస్తుందో గమనించి, దానికి అనుగుణంగా దీటుగా స్పందించాలని సూచించారు. ముఖ్యంగా పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకంపై అసెంబ్లీ లోపల, బయట బలమైన పోరాటం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కాగా, అసెంబ్లీ సమావేశాల కోసం కేసీఆర్ హైదరాబాద్‌కు రావడంతో బీఆర్ఎస్ శ్రేణుల్లో కొత్త ఉత్సాహం నెలకొంది.ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వంపై కేసీఆర్ మీడియా సమావేశంలో తీవ్ర విమర్శలు చేయగా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అంతేస్థాయిలో బదులిచ్చారు. ఈ మాటల యుద్ధం తర్వాత జరుగుతున్న తొలి అసెంబ్లీ సమావేశాలు కావడంతో ఇవి అత్యంత ఆసక్తికరంగా మారాయి. అధికార, ప్రతిపక్షాల మధ్య వాడీవేడీ చర్చలు, ఆరోపణలతో సభ దద్దరిల్లనుందని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.ం

# 31 నుంచి యుజిసి నెట్ పరీక్షలు

హైదరాబాద్: **డిసెంబర్28( రిపబ్లిక్ న్యూస్)**



యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్- నేషనల్ ఎలిజిబిలిటీ టెస్ట్ డిసెంబర్ 2025(యుజిసి నెట్) పరీక్షలు బుధవారం(డిసెంబర్ 31) నుంచి ప్రారంభం కానున్నాయి. జనవరి 7 వరకు రోజుకు రెండు సెషన్లలో ఆన్‌లైన్ విధానంలో యుజిసి నెట్ పరీక్ష జరుగనున్నది. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ(ఎన్‌టిఎ) మొత్తం 85 సబ్జెక్టులకు యుజిసి నెట్ నిర్వహించనున్నది. గత అక్టోబర్ 7 నుంచి నవంబర్ 7 వరకు ఆన్‌లైన్‌లో యుజిసి నెట్ దరఖాస్తులు స్వీకరించిన విషయం తెలిసిందే. ఈ పరీక్షను ఏటా రెండు సార్లు నిర్వహిస్తుంటారు. యుజిసి నెట్ పరీక్షలో రెండు పేపర్లు ఉంటాయి. పేపర్-1లో 50 ప్రశ్నలు... 100 మార్కులు, పేపర్-2లో 100 ప్రశ్నలు... 200 మార్కులు కేటాయిస్తారు. పరీక్షకు 3 గంటల వ్యవధి ఉంటుంది. లాంగ్వేజెస్ మినహా ప్రశ్నపత్రం ఇంగ్లిష్, హిందీలో ఉంటుంది.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక
సోమవారం 29 డిసెంబర్ 2025

# ఎమ్మెల్యేగా గెలవడం ఈజీ..
# సర్పంచ్ గా గెలవడమే కష్టం..

## షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆసక్తికర వ్యాఖ్యలు..

- ఆర్థికంగా భరించాలి.. పోటీ తత్వం ఉండాలి..
- బీఆర్ఎస్ హయాంలో గ్రామాభివృద్ధి భ్రష్టు పట్టింది..
- గ్రామాల అభివృద్ధికి ఇన్చార్జి మంత్రి శ్రీధర్ బాబు సహకరించాలి..
- ఒక్కో సర్పంచ్ కు రూ.10 నుంచి 20 లక్షలు ఇవ్వాలి..
- మంత్రి గడ్డం పట్టుకుని బ్రతిమలాడిన ఎమ్మెల్యే శంకర్..
- శంషాబాద్ లో నూతన సర్పంచులకు ఘనంగా సత్కారం
- పెద్ద ఎత్తున హాజరైన మంత్రి, ప్రజాప్రతినిధులు, ఆయా గ్రామాల సర్పంచులు..





**ప్రజావినికిడి,(షాద్ నగర్):** ఇప్పుడున్న పరిస్థితుల్లో ఎమ్మెల్యేగా గెలవడం ఈజీ..కానీ సర్పంచ్ గా గెలవడం చాలా కష్టం.. ఆర్థిక భారాన్ని భరించాలి..పోటీ తత్వం అలవర్చుకోవాలి.. సమస్యలపై దృష్టి సారించాలి..ఇవన్నీ దాటి ముందుకు వచ్చిన సర్పంచ్ లకు గ్రామాల అభివృద్ధి దిశగా ప్రభుత్వం సహకరించాలి.


ఎన్నో కష్టాలు పడితే తప్ప సర్పంచ్ పదవి సజవుగా కొనసాగే పరిస్థితి లేదని షాద్ నగర్ ఎమ్మెల్యే,రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు.శంషాబాద్ లోని కెఎల్ సిసి ఫంక్షన్ హాల్లో ఐటి,పరిశ్రమల శాఖామంత్రి, జిల్లా ఇన్చార్జ్ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తదితరులు హాజరైన కార్యక్రమం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన జిల్లా సర్పంచులకు సన్మాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆసక్తికరంగా మాట్లాడుతూ,కాంగ్రెస్ ప్రజాస్వామ్యాన్ని గౌరవించే ప్రభుత్వమని,నాడు, నేడు ఎన్నికల నిబంధనలను ఏమాత్రం అతిక్రమించకుండా నిజాయితీగా సర్పంచ్ ఎన్నికల్లో గెలిచిందని గుర్తు చేశారు. ఈరోజు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉందని, జిల్లాకు ఇన్చార్జ్ మంత్రిగా ఉన్న శ్రీధర్ బాబు గ్రామీణ ప్రాంతాలలో ఉన్న సమస్యలను దృష్టిలో పెట్టుకొని నిధుల దిశగా సహకారం అందించాలని కోరారు. జిల్లా పరిధిలో 1200 మంది సర్పంచులు ఉన్నారని వారందరికీ న్యాయం చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. బీఆర్ఎస్ హయాంలో అప్పటి ప్రభుత్వం పంచాయతీలకు నిధులు మంజూరు చేయక గ్రామాలను భ్రష్టు పట్టించిందని విమర్శించారు. నూతన మండలాలను, నూతన గ్రామపంచాయతీలను ఏర్పాటు చేసినప్పటికీ ఎక్కడ కూడా ప్రభుత్వ భవనాలు నిర్మాణం లేక అద్దె భవనాలలో, పాఠశాల గదుల్లో పంచాయతీలు కొనసాగించే పరిస్థితి నెలకొందని అన్నారు. పాలకవర్గం పనిచేసే పరిస్థితి కూడా గ్రామాలలో లేదని వాపోయారు. కొత్త పంచాయతీలకు సొంత భవనాలు ఇవ్వాలని కోరారు. ఇన్చార్జ్ మంత్రిగా దుద్దిళ్ల శ్రీధర్ బాబు గ్రామపంచాయతీలపై ప్రత్యేక దృష్టి పెట్టి ఒక్కో సర్పంచ్ కు పది నుంచి 20 లక్షలు నిధులు ఇవ్వగలిగితే అదే పెద్ద సత్కారం అని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.



### నిధుల కోసం మంత్రినీ బ్రతిమిలాడిన ఎమ్మెల్యే

సర్పంచుల సన్మాన కార్యక్రమంలో వేదికపై ఆసక్తికర సన్నివేశాలు దర్శనమిచ్చాయి. మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబును స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తమ నియోజకవర్గానికి సర్పంచులకు నిధులు కేటాయించాలని ప్రత్యేకంగా బ్రతిమలాడుతుంటే ఆ సన్నివేశం చూసిన వారితోపాటు స్వయంగా మంత్రి కూడా దరహాసంతో సభలో కనిపించారు. తన నియోజకవర్గంలో ఎన్నో సమస్యలు ఉన్నాయని గెలిచిన సర్పంచులకు ప్రత్యేక నిధులు కేటాయించాలని కొంత ప్రత్యేక దృష్టితో చూడాలని అన్నా నువ్వు తలుచుకుంటే అయిపోతుంది మా జిల్లాకు మంత్రి లేరు మీరే ఇన్చార్జి మంత్రి కాబట్టి మా సర్పంచులకు ప్రత్యేకంగా నిధులు ఇవ్వండి అంటూ మంత్రి గడ్డం పట్టుకుని బతిమిలాడుతూ ఉంటే అందరూ సరదాగా నవ్వుకున్నారు.

## స్నేహితునికి శుభాకాంక్షలు తెలియజేసిన మిత్రులు



**ప్రజావినికిడి, (శంషాబాద్):డిసెంబర్ 28:** శంషాబాద్ మండలంలోని కాచారం గ్రామపంచాయతీ ఎన్నికలలో ఉపసర్పంచ్ గా గెలుపు పొందిన రాజకుమార్ కు తన చిన్ననాటి స్నేహితులు విజయ్ కుమార్ గౌడ్, కృష్ణ ముదిరాజ్, రవీందర్ గౌడ్,వడ్డే శేఖర్,ముచ్చింతల రవి స్నేహితులు కలిసి రాజ్ కుమార్ కు శాలువాలతో సన్మానం చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. స్నేహితులు మాట్లాడుతూ,గ్రామ పంచాయతీని గ్రామస్తులను అభివృద్ధి చేయాలని కోరారు తన స్నేహితులను కూడా ఎల్లప్పుడూ సోదర భావంతో కలిసిమెలిసి ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అయిన రాజ్ కుమార్ తన స్నేహితులకు కృతజ్ఞతలు తెలిపారు.

## శ్రీశ్రీశ్రీ పోచమ్మ అమ్మవారి దేవాలయం నూతన డైరక్టర్ గా పిల్లాయిపల్లి నర్సింగ్ నియామకం



**ప్రజావినికిడి,(నాగోల్):** నాగోల్ డివిజన్ జైపురి కాలనీలోని శ్రీశ్రీశ్రీ పోచమ్మ అమ్మవారి దేవాలయం నూతన డైరక్టర్ గా నాగోల్ గ్రామానికి చెందిన శంకరయ్య కుమారుడు పిల్లాయిపల్లి నర్సింగ్ నియామకమయ్యారు. ఈ మేరకు దేవాలయం చైర్మన్,నాగోల్ మాజీ సర్పంచ్ గోల్కొండ మైసయ్య ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు నర్సింగ్ కు నియామకపు పత్రాన్ని అందజేశారు.నూతన డైరెక్టర్ గా నియామకం అయిన నర్సింగ్ ను పలువురు శాలువాతో సన్మానించారు.ఈ సందర్భంగా పిల్లాయిపల్లి నర్సింగ్ మాట్లాడుతూ,తనకి బాధ్యత అప్పగించిన ఆలయ కమిటీ సభ్యులందరికీ ధన్యవాదాలు తెలిపారు.తన వంతు కృషిగా తన బాధ్యతను సక్రమంగా నిర్వర్తిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో దేవాలయం ప్రతినిధులు డప్పు నరసింహరాజు,డప్పు వెంకటేష్,డప్పు పోచయ్య,రమేష్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ ఉప సర్పంచ్ లకు వార్డు మెంబర్లకు సన్మానం



**ప్రజావినికిడి,(షాద్ నగర్):** నియోజకవర్గంలోని కేశంపేట్ మండలం తొమ్మిదిరేకుల గ్రామం నూతన సర్పంచ్ బి కవిత కరుణాకర్ రెడ్డి నిర్వహించిన గెలుపు సందర్భంగా విందు ఏర్పాటు చేశారు,విందులో పాల్గొన్న కేశంపేట మాజీ జెడ్పీటిసి శ్రీమతి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి.ఈ సందర్భంగా గెలిచిన సర్పంచ్,ఉప సర్పంచ్,వార్డ్ మెంబర్లకు అభినందనలు శుభాకాంక్షలు తెలియజేస్తూ గ్రామాల అభివృద్ధికి ఎల్లవేళలా అందుబాటులో ఉండాలని అభివృద్ధికి కావలసిన నిధులు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సహకారంతో గ్రామానికి అధిక నిధులు వచ్చే విధంగా కృషి చేస్తానని తెలిపారు.

## మంత్రి శ్రీధర్ బాబు ను కలిసిన చౌదర్ గూడ సర్పంచ్ మల్చలం లక్ష్మీ లింగం





**ప్రజావినికిడి, (శంషాబాద్):డిసెంబర్ 28,** నూతనంగా ఎన్నుకోబడిన సర్పంచులకు సన్మాన కార్యక్రమం రంగారెడ్డి జిల్లా శంషాబాద్ లో కార్యక్రమం నిర్వహించబడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దుల శ్రీధర్ బాబు హాజరయ్యారు. అందులో భాగంగా ఐటీ,పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు ను చౌదర్ గూడ సర్పంచ్ మల్చలం లక్ష్మీ లింగం కలవడం జరిగింది. అనంతరం మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ,నిత్యం ప్రజల్లో ఉండి,ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టి సాదిస్తూ పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు.వచ్చే ఎంపీటీసీ జడ్పీటిసి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ లు కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.సర్పంచులు పార్టీ బలోపేతానికి అంకితభావంతో పని చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యురాలు తాళ్ళ జయమ్మ, మల్చలం వినయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## షాద్‌నగర్‌లో హనుమాన్ దేవాలయ కోనేరు పునరుద్ధరణకు శ్రమదానం





**ప్రజావినికిడి,(షాద్ నగర్):**
రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ పట్టణం పదో వార్డులోని హనుమాన్ దేవాలయ ప్రాంగణంలో ఉన్న చారిత్రాత్మక కోనేరు పునరుద్ధరణకు బజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో ఆదివారం శ్రమదాన కార్యక్రమం నిర్వహించారు.కాలక్రమంలో మట్టి,చెత్త పేరుకుపోయి నిర్లక్ష్యానికి గురైన ఈ కోనేరును తిరిగి పూర్వ వైభవానికి తీసుకురావాలనే లక్ష్యంతో యువత, సేవాసంస్థల కార్యకర్తలు ముందుకు వచ్చారు.సోషల్ మీడియాలో వచ్చిన ఒక పోస్ట్‌కు స్పందించిన నంద్యాల ప్రాంతానికి చెందిన ఉపేందర్ యుగంధర్ రాజు షాద్‌నగర్‌కు చేరుకుని శుభ్రత కార్యక్రమానికి నాయకత్వం వహించారు.గత మూడు సంవత్సరాలుగా తెలుగు రాష్ట్రాల్లో కోనేరు,సరస్సులు, దేవాలయ ప్రాంగణాల పరిశుభ్రత కార్యక్రమాల్లో పాల్గొంటూ సేవలందిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఇందులో భాగంగా పదో వార్డులోని ఈ ఘన చరిత్ర కలిగిన కోనేరులో పేరుకుపోయిన మట్టిని,చెత్తను తొలగిస్తూ శ్రమదానం చేపట్టారు.ఈ కార్యక్రమానికి స్థానిక బజరంగ్‌దళ్ అధ్యక్షుడు వినయ్, శంషాబాద్ ప్రాంతానికి చెందిన కుష్బూ శర్మ, పట్టణ నాయకుడు హరీ భూషణ్ పటేల్ తదితరులు హాజరై మరమ్మత్తులు,శుభ్రత చర్యల్లో పాల్గొన్నారు.


ఈ సందర్భంగా హరీ భూషణ్ పటేల్ మాట్లాడుతూ,సనాతన ధర్మానికి ప్రతీకగా నిలిచిన చారిత్రాత్మక కట్టడాల సంరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత.రాజకీయాలకు అతీతంగా అందరూ కలిసికట్టుగా ఈ కోనేరును పునరుద్ధరించడమే నిజమైన సేవని పేర్కొన్నారు.ఈ శ్రమదాన కార్యక్రమం స్థానిక ప్రజల్లో చైతన్యాన్ని రగిలించిందని నిర్వాహకులు తెలిపారు.దేవాలయ పరిసరాలు శుభ్రంగా మారడంతో పాటు సంప్రదాయం, సంస్కృతి పట్ల బాధ్యత భావన పెరిగిందన్నారు.కోనేరును పూర్తిగా పునరుద్ధరించేందుకు అవసరమైన తదుపరి చర్యలు చేపడతామని వెల్లడించారు.రాజకీయాలకు అతీతంగా వివిధ పార్టీలకు చెందిన నాయకులు ఒకే వేదికపై పాల్గొని తమ వంతుగా శ్రమదానం చేశారు.ఒకప్పుడు గ్రామ జీవనానికి ప్రాణవాయువులుగా నిలిచిన కోనేరులు నేడు కనుమరుగవుతున్న తరుణంలో, షాద్‌నగర్‌లో ప్రారంభమైన ఈ శ్రమదాన ఉద్యమం ఇతర ప్రాంతాలకు కూడా ఆదర్శంగా నిలుస్తుందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.ఈ కార్యక్రమంలో షాద్‌నగర్ పట్టణ అధ్యక్షులు పురమణి హరీ భూషణ్ పటేల్, సీఎస్కే కాలనీ అధ్యక్షులు బంటారం మహేష్ గౌడ్,బీజేపీ సీనియర్ నాయకులు వెంకటయ్య యాదవ్,టీఆర్ఎస్ సీనియర్ నాయకులు బిక్షపతి,శివ తదితరులు పాల్గొని శ్రమదానానికి భుజం వేశారు.

## శంషాబాద్ జోనల్ కమిషనర్ ని కలిసిన రాజమల్ల వినయ్

**ప్రజావినికిడి, (శంషాబాద్):డిసెంబర్ 28,** జీహెచ్ఎంసీ విస్తరణలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం శంషాబాద్ ను ప్రత్యేక జోన్గా ఏర్పాటు చేసింది.ఆదిబట్ల, బడంగ్ పేట, శంషాబాద్,జల్ పల్లిలను కలిపి శంషాబాదన్ను ప్రత్యేక జోన్గా ఏర్పాటు చేసింది.శంషాబాద్ జోన్ ఏర్పాటు చేయడంతో పాటు జోనల్ కమిషనర గా గతంలో రాజేంద్రనగర్ ఆర్డీవోగా సమర్థవంతంగా విధులు నిర్వహిం చిన చంద్రకళను ప్రభుత్వం నియమించింది. శుక్రవారం జోనల్ కార్యాలయంలో ఆమె బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా శంషాబాద్ కు చెందిన కాంగ్రెస్ సీనియర్ రాచమల్ల వినయ్ తన మిత్రులతో కలిసి జోనల్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా జోనల్ కమిషనర్ చంద్రకళ ని కలిశారు. ఈ సందర్భంగా రాచమల్ల వినయ్



మాట్లాడుతూ,పాలన విభాగంలో అపరిమితమైన అనుభవం ఉన్న ఈ ప్రాంతానికే సుపరిచితమైన చంద్రకళను జోనల్ కమిషనర్ నియమించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు.ఆమె శంషాబాద్ జోనల్ కమిషనర్ పూర్తిస్థాయిలో కొనసాగాలని



ఆకాంక్షిస్తూ..అభివృద్ధి పనులకు సంపూర్ణ సహకారం అందిస్తామని తెలిపారు.

# దిల్సుఖ్నగర్ మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ షో రూమ్ లో ఆభరణాల ప్రదర్శన





**ప్రజావినికిడి,(దిల్సుఖ్నగర్):**
ప్రపంచంలో అతిపెద్ద బంగారు వజ్రభరణాల రిటైల్ వ్యాపార సంస్థలో ఒకటిగా ప్రఖ్యాతిగాంచిన మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ భారతదేశం యొక్క గొప్ప సాంస్కృతిక వైభవంలో వివాహ ఆభరణాల ప్రాముఖ్యతను ఎప్పటినుండో అర్థం చేసుకుంటూ ఉంది ప్రతి వధువు యొక్క సంప్రదాయాన్ని గౌరవిస్తూ స్వేచ్ఛత నిష్ట నైపుణ్యం కలబోసి ఎంతో శ్రద్ధగా ఎంపిక చేసిన ప్రత్యేక డిజైన్లతో రూపొందించిన వివాహ ఆభరణాలను అందిస్తుంది మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్
బ్ రైట్స్ ఆఫ్ ఇండియా 15వ ఎడిషన్ ప్రాధాన్యతలు గురించి అడిగినప్పుడు మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ చైర్మన్ ఎంపి అహ్మద్ ఇలా అన్నారు.ప్రతి ఏడాది బ్ రైడ్స్ ఆఫ్ ఇండియా మనదేశంలోని వధువులకు ఒక నివాళిగా భావిస్తాయి ఈ 15వ ఎడిషన్ ప్రయాణంలో ముఖ్యమైన మైలు రాయిని సూచిస్తుంది.

**భారతదేశమంతా వ్యాపించే సంప్రదాయాలు..**

ఈ కలెక్షన్ కు మరింత ప్రత్యేక కల్పించేది మలబార్ గోల్డ్ యొక్క సిగ్నేచర్ బ్ రైడల్ లైనులను కొన్నింటిని కలిసి 20 25 ఎడిషన్ తీసుకొస్తుంది వాటిలో భారతీయ వారసత్వం ఆలయ కల నుండి ప్రేరణ పొందిన డివైన్ కలెక్షన్ రూపీస్ ఎమరల్స్ సైపర్ వంటి రత్నాలతో సమృద్ధిగా ఉన్న కలెక్షన్ సాంప్రదాయ మూలాలతో భారతదేశం సాంస్కృతిక వైభవాన్ని తీసుకోబడిన వజ్రాలను మిగతం చేసే సమకాలిక డైమండ్స్ కలెక్షన్ ఉన్నాయి కొన్ని గొప్ప వేడుకల ద్వారా మరికొన్ని సన్నిహిత ఆచారాల ద్వారా తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ వ్యాప్తంగా తరతరాలుగా వస్తున్న ప్రతి వధువు యొక్క సంప్రదాయాలను ప్రత్యేకంగా గౌరవిస్తుంది ఆచారాలు మారిన వారసత్వంతో సంబంధం మాత్రం స్థిరంగా ఉంటుంది ఈ వైవర్ధాన్ని గౌరవించాలా మలబార్ ఆభరణాలు రూపించబడ్డాయి తెలంగాణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో ని ప్రతి వధువు యొక్క బలం తేజస్సు కాలాతీత ఆనందాన్ని ఆభరణాలు ప్రతిబింబెస్తాయి అని ఎన్టీఆర్ అన్నారు. గొప్ప వైభవాన్ని తెలుగు వివాహాలు ఒకచోట చేర్చుతాయి.. ఈ ప్రదర్శన సందర్భంగా కష్టపడ్డ కోసం ప్రత్యేక ఆహ్వాలను ప్రకటించారు.అన్ని బంగారం రత్నాల ఆభరణాల తరుగు చార్జీలపై 30% వరకు వజ్రాల విలువపై 30 శాతం వరకు తగ్గింపు ఆఫర్ 18 2026 వరకు అందుబాటులో ఉంటుంది.బ్ రైట్స్ ఆఫ్ ఇండియా 15 ఎడిషన్ గురించి అడిగినప్పుడు మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ చైర్మన్ ఎంపీ అహ్మద్ మాట్లాడుతూ ప్రతి ఏడాది బ్ రైట్స్ ఆఫ్ ఇండియా మనదేశంలో వధువులకు ఒక నివాళిగా భావిస్తాము ఈ 15వ ఎడిషన్ మా ప్రయాణంలోగా ముఖ్యమైన మైలు రాయిని చూసి సూచిస్తుంది. వధువులు తమ సంప్రదాయాలను గౌరవిస్తూనే, వాటికి తమ స్వీయ వ్యక్తి కరుణాలను ఎలా జోడిస్తారో ఇప్పుడు బలంగా చెప్పాము ఆ సంప్రదాయాలను లోతును ఆమెను నిర్వహించే జ్ఞాపకాలను ఆభరణాలను బంధాలను సంబరంగా ప్రదర్శిస్తుంది. పారదర్శకత నాణ్యత హామీల పట్ల మలబార్ ఎప్పటికీ కట్టుబడి ఉంటుంది.ప్రత్యేకమైన నమ్మకమైన ఆభరణాలను ఎంచుకోవడంలో ప్రతి కుటుంబం విశ్వాసంతో ఉండాలని కోరుకుంటున్నాని మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ చైర్మన్ ఎంపి అహ్మద్ అన్నారు.

# డెస్క్ జర్నలిస్టులందరికీ పూర్తిస్థాయిలో న్యాయం చేస్తాం..

**బస్ పాస్ లతో సహా ఇతర అన్ని సంక్షేమ పథకాలు వారికి వర్తింపజేయిస్తాం..**

**అవాస్తవాలతో కొందరు తప్పుద్రోవ పట్టిస్తున్నారు -టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీ..**

**ప్రజావినికిడి,(అబిడ్స్):**
జర్నలిస్టుల సంక్షేమం కోసం గత 70 ఏళ్లుగా పాటుపడుతున్న తమ సంఘం డెస్క్ జర్నలిస్టులకు ప్రభుత్వం అన్యాయం చేస్తే ఊరుకునే ప్రసక్తే లేదని,బస్ పాస్ లతో సహా అన్ని సంక్షేమ పథకాలను వారికి వర్తింపజేసేందుకు తాము ప్రభుత్వంతో చర్చించి పూర్తి స్థాయిలో న్యాయం చేస్తామని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే) రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీ భరోసా ఇచ్చారు.డెస్క్ జర్నలిస్టులను ఇతర జర్నలిస్టులను తాము వేరుగా చూడడం లేదని,వారికి కూడా బస్ పాస్ లతో సహా ఇతర ప్రభుత్వ సంక్షేమ పథకాలన్నింటిని తప్పకుండా వర్తింప చేయిస్తామని అన్నారు.ఆదివారం బషీర్ బాగ్ లోని యూనియన్ కార్యాలయంలో జరిగిన (టీయూడబ్ల్యూజే) రాష్ట్ర ముఖ్యుల సమావేశానంతరం యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రాంనారాయణ,రాష్ట్ర నాయకులతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.గత 10 ఏళ్ల కాలంలో డెస్క్ జర్నలిస్టులకు కొంతమందికి మాత్రమే అక్రిడేషన్ కార్డులు ఇచ్చారని,కానీ ఇప్పుడు తాము డెస్క్ లో పనిచేసే జర్నలిస్టులందరికీ మీడియా కార్డులు అందించేందుకు కృషి చేస్తున్నామన్నారు. అంతేకాకుండా ప్రతి ఒక్కరికి హెల్త్ కార్డుతో పాటు ఇతర సంక్షేమ పథకాలను వర్తింపజేసేలా కృషి చేస్తామన్నారు. అదేవిధంగా నానాటికి జర్నలిజంలో అడుగంటుతున్న విలువలను పెంపొందించేందుకే కొన్ని కట్టుదిట్టమైన నిబంధనలతో రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా 252 జీవోను తీసుకొచ్చిందని ఆయన తెలిపారు. ఉనికి చాటుకోవడానికి కొన్ని సంఘాలు,డెస్క్ జర్నలిస్టులకు అన్యాయం జరుగుతుందంటూ గగ్గోలు పెట్టడంలో వాస్తవం లేదని, అబద్దాలు, కల్పితాలతో వాళ్ళు చేస్తున్న అపోహలు నమ్మవద్దని ఆయన జర్నలిస్టులను కోరారు. 252 జీవో తో 13వేల అక్రిడేషన్ కార్డులు తగ్గుతున్నట్లు ఆందోళన చేస్తున్న సంఘానికి ఎవరు చెప్పారని ప్రశ్నించారు. అర్హులైన ప్రతి జర్నలిస్టుకు అక్రెడిటేషన్ కార్డులు అందేలా చేయడమే



టియుడబ్ల్యూజే ప్రధాన ధ్యేయం అన్నారు. 1996 సంవత్సరానికి ముందు ఉమ్మడి రాష్ట్రంలో కేవలం 3 వేల అక్రిడేషన్ కార్డులు మాత్రమే ఉండేవని, అప్పటి తమ సంఘం ప్రభుత్వంతో కొట్లాడి గ్రామీణ విలేకరులందరికీ మండలాల వారీగా అక్రిడిటేషన్లు ఇప్పించిన చరిత్ర తమకు ఉందన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో 3వేల అక్రిడిటేషన్ లను 12వేలకు పెంచిన ఘనత తమ సంఘానిదేనన్నారు. తెలంగాణ రాష్ట్రంలో దేశంలో ఎక్కడా లేని విధంగా 23 వేల అక్రెడిటేషన్ కార్డులు ఇచ్చామని గొప్పలు చెబుకుంటున్న మిత్రులు,పక్కనే ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూడా అదే సంఖ్యలో అక్రెడిటేషన్ కార్డులు ఇచ్చారన్న విషయాన్ని మర్చిపోతున్నారని గుర్తు చేశారు.కార్డుల సంఖ్య ముఖ్యం కాదని,ఆ కార్డులతో ఎన్ని సంక్షేమ పథకాలను అమలు చేసారో,వాటి కోసం ఎన్ని ఉద్యమాలు చేసారో చెబితే బాగుంటుందన్నారు. 252 జీవో తెచ్చి జర్నలిస్టులకు అన్యాయం చేస్తున్నారని తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డిని విమర్శించడం సరైంది కాదన్నారు.మీడియా అకాడమీ చైర్మన్ ఆధ్వర్యంలో ఏడుగురు ప్రముఖులైన పాత్రికేయులతో కమిటీ ఏర్పాటై, ఐదారుసార్లు సమావేశమై మార్గదర్శకాలు రూపొందించిన విషయం గగ్గోలు చేస్తున్న మిత్రులకు తెలియదా? అని విరాహత్ ప్రశ్నించారు. సమాచార శాఖ కమిషనర్ తో పాటు ఆంధ్రజ్యోతి మాజీ సంపాదకులు కే.శ్రీనివాస్,ది హిందూ పత్రిక పొలిటికల్ ఎడిటర్ రవికాంత్ రెడ్డి, వి6 వెలుగు పత్రిక సీఈవో అంకం రవి, సియాసత్ ఎడిటర్ ఆమెర్ అలీ ఖాన్, ఫోటో జర్నలిస్టు అసోసియేషన్ నాయకుడు కె.ఎన్.హరి తదితరులతో వేసిన కమిటీ రూపొందించిన నిబంధనల మేరకే 252 జీవో వచ్చిందన్న విషయాన్ని మర్చిపోవద్దన్నారు. గత ప్రభుత్వ హయాంలో అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ సూచనల మేరకు జర్నలిస్టుల అక్రిడేషన్ కార్డుల నియమ నిబంధనలు రూపొందించేందుకు సీనియర్ సంపాదకులు రామచంద్రమూర్తి ఆధ్వర్యంలో ఏర్పాటైన కమిటీ సూచించిన సిఫార్సులను అప్పటి మీడియా అకాడమీ చైర్మన్ ఎందుకు అమలు చేయలేదని ఆయన ప్రశ్నించారు. రామచంద్ర మూర్తి కమిటీ సిఫార్సులకు భిన్నంగా తీసుకువచ్చిన 239 జీవో తో జర్నలిస్టులకు అన్యాయం జరుగుతుంటే అప్పటి మీడియా అకాడమీ చైర్మన్,ఆయన సంఘం ఎందుకు నోరెత్తలేదన్నారు.ఆ జీవోతో చిన్న మధ్య తరహా పత్రికలకు, ఉర్దూ పత్రికలకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. దాదాపు 4500 అక్రెడిటేషన్ కార్డులు తొలగించబడ్డాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. పోరాటాలతో సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో, తెలంగాణకు చెందిన యాజమాన్యాలు స్థాపించిన రెండు ప్రధాన పత్రికలకు అక్రెడిటేషన్లను అడ్డుకున్నది ప్రస్తుతం ఆందోళన చేస్తున్న సంఘమేనని విరాహత్ ఆరోపించారు.ఆ విషయంలో ప్రెస్ కౌన్సిల్ ను ఆశ్రయించి, ఆ పత్రికలకు న్యాయం చేసిన ఘనత తమ సంఘనిదే అని ఆయన గుర్తుచేసారు. 252 జిఓలో ఉన్న కొన్ని లోటు పాట్లను తాము గుర్తించామని, వాటిని సవరించేందుకు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్ళనున్నట్లు ఆయన స్పష్టం చేసారు.ఏది ఏమైనా అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులందరికీ అక్రెడిటేషన్ కార్డులు, మీడియా కార్డులు అందించేందుకు తమ సంఘం తీవ్రంగా కృషి చేస్తుందని ఆయన హామీ ఇచ్చారు. యూనియన్ ప్రధాన కార్యదర్శి కె. రాంనారాయణ మాట్లాడుతూ,ఇటీవల తమ సంఘం సమాచార శాఖ కమిషనర్ కార్యాలయం ముందు రెండు వేల మంది జర్నలిస్టులతో నిర్వహించిన మహా ధర్నాతో ప్రభుత్వం దిగివచ్చి యుద్ధప్రాతిపదికన జీవో జారీ చేసిందన్నారు.అయితే ఆస్తిత్వం కోసం, ఉనికిని చాటుకోవడానికి ఒక సంఘం తమ సంఘ జాతీయ నాయకుడిపై దుష్ప్రచారం చేస్తూ అలజడి సృష్టించడం సహించరానిదన్నారు. ఇప్పటివరకు తెలుగు రాష్ట్రాల్లో వర్కింగ్ జర్నలిస్టులకు అందిన సంక్షేమ పథకాలన్నీ తమ సంఘం పోరాట ఫలితమేనన్నారు. విలేకరుల సమావేశంలో టీయుడబ్ల్యూజే రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి కల్హూరి రాములు, ఉపాధ్యక్షుడు గాడిపల్లి మధు,కార్యదర్శులు కె.శ్రీకాంత్ రెడ్డి, వరకాల యాదగిరి,జి. మధు గౌడ్,కోశాధికారి యం.వెంకట్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఏ.రాజేష్, తెలంగాణ చిన్న, మధ్యతరగతి పత్రికల సంఘం అధ్యక్షుడు యూసుఫ్ బాబు, హెచ్.యూ.జే అధ్యక్షుడు శిగా శంకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య మిత్రాల పోరాట ఫలితంగా ఎనిమిది గంటల పని దినం



**ప్రజావినికిడి, (హైదరాబాద్ ):**సిఐటియు తెలంగాణ యునైటెడ్ మెడికల్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ కు అనుబంధంగా ఉన్న రాజీవ్ ఆరోగ్యశ్రీ మిత్రాల యూనియన్ ఆధ్వర్యంలో హైదరాబాద్లో రాష్ట్ర స్థాయి సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు గిరి యాదయ్య మాట్లాడుతూ గత సంవత్సర కాలంగా యూనియన్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమాలు సమీక్షించారు. ముఖ్యంగా గతంలో సమ్మె సందర్భంలో రాష్ట్ర ప్రభుత్వము హామీ ఇచ్చిన విధంగా ఆరోగ్యమిత్రాల కేడర్ను మారుస్తూ వేతనాన్ని 19వేల 500 హామీని అమలు చేయడం కొరకు చేసిన కృషిపై చర్చించారు. రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి,సెక్రటరీ హెల్త్ ఫైల్ ను ఆమోదించారు. ఫైనాన్స్ సెక్రటరీ ఆమోదిస్తే సీఈఓ ద్వారా జీవో రావాల్సిన అవసరం ఉంది.దాని కోసం కృషి చేయాలని సమావేశంలో తీర్మానం చేసుకున్నారు. అలాగే యూనియన్ ఆధ్వర్యంలో జరిగిన పోరాట ఫలితంగా గతంలో ఎప్పుడూ లేని విధంగా ఆరోగ్యశ్రీ విభాగంలోని మిత్రులందరికీ ఎనిమిది గంటల పని దినం అమలు చేశారు. అలాగే ప్రభుత్వ కాంట్రాక్టు ఉద్యోగులకు సమానంగా సెలవులు అమలు చేస్తామని ప్రభుత్వం జీవో జారీ చేసింది.అలాగే ఇంక్రిమెంటు కోసం కృషి చేయవలసిన అవసరం ఉంది. ఉద్యోగులకు ఎక్స్గ్రేషియా, హెల్త్ కార్డులు,ఉద్యోగ భద్రత కోసం రాబోయే కాలంలో కృషి చేయాలని నిర్ణయించారు. అనంతరం సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షుడు భూపాల్ మాట్లాడుతూ ఆరోగ్య మిత్రల ఐక్యమత్యం వల్ల నేడు రెండు సమస్యలు పరిష్కారం అయ్యాయి.రాబోయే కాలంలో క్యాడర్ కోసం వేతనాల పెంపూ కోసం ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు .ఆరోగ్యశాఖ మంత్రి సహకారంతోనే ఇప్పటి దాకా కొన్ని సమస్యలు పరిష్కారమయ్యాయని అన్నారు. భవిష్యత్తులో కూడా ప్రభుత్వం సానుకూలంగా పరిష్కారం చేస్తుందని ధీమా వ్యక్తం చేశారు. లేని పక్షంలో ఐక్యంగా ఉద్యమాలకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుమార్,రాష్ట్ర నాయకులు సుమన్, హైదరాబాద్ అధ్యక్షులు రాజు , నాగరాజు,రవీందర్, కిషోర్,లిల్లీ పుష్ప , వజ్ర,శ్రీకాంత్,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎలికట్ట అమ్మవారి సన్నిధిలో నూతన సర్పంచులకు ఘన సన్మానం






**ప్రజావినికిడి,(షాద్ నగర్):**ఫరూక్నగర్ మండలం ఎలికట్ట గ్రామ దేవత శ్రీ దుర్గాదేవి ఆలయంలో నూతనంగా ఎన్నికైన సర్పంచులు,వార్డు సభ్యులకు ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఆలయ ప్రధాన పూజారి మహారాజ శ్రీ జక్కుల నరసింహులు స్వామి,పూజారి సురేష్ పంతులు ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు,హెూమాలు నిర్వహించి గ్రామ శాంతి సమృద్ధుల కోసం ప్రార్థనలు చేశారు.ఈ సందర్భంగా సర్పంచులు మాట్లాడుతూ,గ్రామాభివృద్ధే తమ ప్రధాన లక్ష్యమని,ప్రజల సమస్యలకు వెంటనే స్పందిస్తూ పారదర్శక పాలన అందిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సభలో ఎలికట్ట గ్రామ సర్పంచ్ వాకిటి నవకిరణి,ఉప సర్పంచ్ బుడ్డ నరసింహ,పాపిరెడ్డి గూడెం గ్రామ సర్పంచ్ శశిరేఖ యాదయ్యతో పాటు పలువురు వార్డు సభ్యులు,గ్రామ పెద్దలను శాలువాలతో ఘనంగా సత్కరించారు.

## ఎట్టకేలకు సిగాచీ ఎండి అరెస్టు..

**14రోజుల జ్యుడిషియల్ రిమాండ్ జూన్ 30న పరిశ్రమలో పేలుడు..**

**54 మంది దుర్మరణం యాజమాన్యం నిర్లక్షమే కారణమని తేల్చిన సాంకేతిక నిపుణుల కమిటీ**



**సంగారెడ్డి డిసెంబర్28ప్రజావినికిడి,:** సిగాచీ పరిశ్రమ ఎండి, సిఇఓ అమిత్ రాజ్ సిన్హాను అరెస్టు చేశారు. ఈ మేరకు ఎస్పి పరితోష్ పంకజ్ ఆదివారం సాయంత్రం మీడియాకు తెలిపారు. జూన్ 30న పటాన్చెరు మండ లం, పాశమైలారం పారిశ్రామికవాడలో ఉన్న సిగాచీ పరిశ్రమలో పేలుడు కారణంగా 54 మంది దుర్మరణం చెందిన విషయం తెలిసిందే. ఈ ఘోర దుర్ఘటన ఫలితంగా ఆయా కుటుంబాలు రోడ్డున పడ్డాయి. మృతదేహాల గుర్తింపు ప్రహసనంగా మారింది. శిథిలాలను తవ్వినప్పటికీ ఇంకా కొందరి ఆచూకీ లభించలేదు. ఆ కుటుంబాల బాధ వర్ణనాతీతం. 54 మందిని పొట్టనపెట్టుకున్న దుర్ఘటనపై అప్పట్లోనే..భానూర్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదైంది. ఆరు నెలలుగా కేసు దర్యాప్తు కొనసాగుతోంది. ఎట్టకేలకు యాజమాన్యంపై చర్యలు ప్రారంభమయ్యాయి. యాజమా న్యం నిర్లక్షం కారణంగానే ప్రమాదం సంభవించిందని ప్రభుత్వం నియమించిన సాంకేతిక నిపుణుల కమిటీ ఇటీవల నివేదికలో పేర్కొంది. ఈ కేసులో బాధ్యులను గుర్తించకపోవడంపై ఇటీవల హైకోర్టు కూడా ఆగ్రహం వ్యక్తం చేసింది. బాధిత కుటుంబాలకు పరిహారం అందించడంలో కూడా ఇంకా అలసత్వం కొనసాగుతోంది. ఈ తరుణంలో గుట్టు చప్పుడు కాకుండా కంపెనీ ఎండిని జిల్లా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. శనివారం సాయంత్రం అరెస్టు చేసి జుడీషియల్ రిమాండుకు తరలించామని, గౌరవం న్యాయస్థానం నిందితునికి 14 రోజుల జుడీషియల్ రిమాండ్కు ఆదేశించిందని ఎస్పి పేర్కొన్నారు. ఈ కేసుకు సంబంధించి దర్యాప్తు ఇంకా కొనసాగుతున్నదని తెలిపారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



## ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**ప్రజావినికిడి,(ఎల్బీనగర్):డిసెంబర్ 28,**కాంగ్రెస్ పార్టీ 141 ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఎల్బీనగర్ నియోజకవర్గం మన్సురాబాద్ డివిజన్లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఆధ్వర్యంలో డివిజన్ అధ్యక్షు లు బుడ్డ సత్యనారాయణ కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరణ చేశారు.ఈ సందర్భంగా డివిజన్ అధ్యక్షులు బుడ్డ సత్యనారాయణ మాట్లాడుతూ,కాంగ్రెస్ పార్టీ ఈ దేశానికి స్వాతంత్రం తెచ్చిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అహింస మార్గంలో స్వాతంత్రాన్ని తెచ్చిన పార్టీ అని అన్నారు.ఈ దేశంలో ఎన్నో పెద్దపెద్ద ప్రాజెక్టులు నిర్మించిన పార్టీ కాంగ్రెస్ పార్టీ ఎన్నో ఐఐటీలు ఎన్నో టెక్నాలజీలు తెచ్చిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని కొనియాడారు.దేశంలో రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత మన అందరి పైన ఉందన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 6 గ్యారంటీలను పకడ్బందీగా అమలు చేయడం జరుగుతోందన్నారు.ఎల్బీనగర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మధుయాష్కి గౌడ్ నేతృత్వంలో ప్రతి డివిజన్లో ఎన్నో కోట్ల రూపాయలు తెచ్చి అభివృద్ధి కార్యక్రమాలు చేయడం జరుగుతుందన్నారు.పార్టీలకతీతంగా అభివృద్ధి జరగాలి అనే ధ్రుడసంకల్పంతో మధుయాష్కీ గౌడ్ పనిచేస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈశ్వరమ్మ యాదవ్,కొప్పుల వెంకటరెడ్డి,చిరంజీవి, జెక్కిడి సత్యతేజ రెడ్డి,కడారి బాలకృష్ణ, సురేష్,శేఖర్ గౌడ్,మైనార్టీ నాయకులు కాజా, శ్రావణ్,స్వామి గౌడ్, లాలయ్య,కర్ణాకర్,గోపి,విటల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బీసీ జన భోజనాలు విజయవంతం

### 42 శాతం బిసి రిజర్వేషన్లు సాధించడమే తమ లక్ష్యం ఆర్ కృష్ణయ్య



**ప్రజావినికిడి,(ఎల్బీనగర్):డిసెంబర్ 28,**వనస్థలిపురంలోని మహావీర్ హరిణ వనస్థలి జింకల పార్కులో నిర్వహించిన బీసీ జన భోజనాల కార్యక్రమం విజయవంతమైంది.గాయకులు సాంస్కృతిక కార్యక్రమాలతో ఆటపాటలతో హోరెత్తించారు.ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. బీసీలందరూ ఒకే వేదిక పైకి రావడం సంతోషించతగ్గ విషయమని ఇలాంటి జన భోజనాల కార్యక్రమం బీసీల అందర్నీ ఐక్యం చేయడంలో ఉపయోగపడతాయని ఆర్ కృష్ణయ్య అన్నారు. బీసీలలో రాజకీయ చైతన్యం రావాలని చట్టసభల్లో విద్యా ఉద్యోగ రంగాల్లో 42 శాతం రిజర్వేషన్లు సాధించేంతవరకు పోరాటం ఆగదన్నారు. ఇలాంటి మహోత్తరమైన కార్యక్రమాలలో ప్రతి బీసీ బిడ్డ కుల సంఘ ప్రతినిధులు యువత మహిళలు ఉద్యోగులు మేధావులు అందరూ కలిసి రావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి భీమ్రాజ్ ,బీసీ జనబోజనాల నిర్వహణ కమిటీ సభ్యులు చైర్మన్ చామకూర రాజు, గౌరవ అధ్యక్షులు బొమ్మ రఘురాం నేత ,కన్వీనర్ కె వి గౌడ్, కొండల్ గౌడ్, బిఆర్ ముదిరాజ్, రాంబాబు,ఉపేంద్ర యాదవ్,యువరాజ్ వంశరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పర సంఘంక్యాలెండర్ ఆవిష్కరణ



**ప్రజావినికిడి,(ఎల్బీనగర్):**ఆదివారం రోజు బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని గాయత్రి నగర్ బ్యాంక్ కాలనీలో సగర (ఉప్పర) సంఘంవారి ఆధ్వర్యంలో నిర్వహించిన నూతన సంవత్సర 2026 క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి హాజరు కావడం జరిగింది.ఈ కార్యక్రమంలో సగర సంఘం అధ్యక్షులు మోడల్ ఆంజనేయులు,ప్రధాన కార్యదర్శి వేముల రామ్మోహన్, సలహాదారులు రంగారావు, ఉపాధ్యక్షులు కొండన్న, ట్రెజరర్ ఆంజనేయులు,యువ నాయకులు భాను మరియు సంక్షేమ సంఘం సభ్యులు తదితరులు ఉన్నారు.

## అర్ధరాత్రి వరకూ మద్యం దుకాణాలా?:



ై ఎ ా ద ర ం ా బ ా ద ్ ః **డిసెంబర్28ప్రజావినికిడి,:**డ్రగ్స్ రహిత రాష్ట్రంగా చేస్తామంటూ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఒకవైపు చెబుతుంటే ఈ నెలాఖరున కొత్త సంవత్సరం వేడుకలు జరుపుకోవాలంటూ మద్యం దుకాణాలకు అర్ధరాత్రి వరకూ అనుమతించడం ఏమిటని గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ రాష్ట్ర ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. డ్రగ్స్, గంజాయి కేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయని ఆయన ఆదివారం మీడియాతో మాట్లాడుతూ ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో అనేక మంది డ్రగ్స్ సేవిస్తున్నారని, విచ్చల విడిగా విక్రయాలు జరుగుతున్నాయని ఆయన ఆరోపించారు. దీనిపై హైదరాబాద్ పోలీసు కమిషనర్ సజ్జనార్ స్పందించాలని ఆయన డిమాండ్ చేశారు. కొత్త సంవత్సరం వేడుకల కోసమంటూ మద్యం దుకాణాలను అర్ధరాత్రి వరకూ తెరిచి ఉంచేందుకు అనుమతించడం పట్ల రాజాసింగ్ తీవ్ర అభ్యంతరం తెలిపారు.

# ఎక్సైజ్ శాఖలో
# ఆ నలుగురిదే హవా..

### షాద్ నగర్ లో ఓ అధికారి వింత పోకడ - ఆ నాలుగు షాపులకు సప "రేటు"
### ఎమ్మార్పీ ధరల కంటే తక్కువకు మద్యం విక్రయం.. - అక్రమ వాణిజ్య పద్ధతిలో షాపుల మద్యం విక్రయాలు..
### రాష్ట్ర ఎక్సైజ్ శాఖ ఉన్నతాధికారులకు బాధితుల ఫిర్యాదు..

**ప్రజావినికిడి,(షాద్ నగర్):**
రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ లో మద్యం రిటైల్ దుకాణాలు కొన్ని ఎక్సైజ్ నిబంధనలకు విరుద్ధంగా తక్కువ ధరలకు మద్యం అమ్మకం దురుద్దేశంతో కార్టలైజేషన్ ను ప్రోత్సహించడం పట్ల ఎక్సైజ్ శాఖ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నట్లు ఆరోపణలు గుప్పుమంటున్నాయి. రాష్ట్ర రాజధాని హైదరాబాద్ కు కూత పెట్టు దూరంగా ఉన్న షాద్ నగర్ పట్టణంలో భారీగా మద్యమికరాయలు జరుగుతుంటాయి. అయితే ఎక్సైజ్ శాఖ నిబంధనలకు విరుద్ధంగా ఇక్కడ సొంత రాజ్యం సొంత నియమాలు సొంత నిబంధనలు నడుస్తున్నట్లు చర్చలు గుప్పుమంటున్నాయి.



ఎక్సైజ్ శాఖ అధికారి ఒకరు కొందరికి స్వేచ్ఛను ప్రసాదించడం మరికొందరిని బెదిరిస్తున్నారన్న ఆరోపణలు మిన్నంటాయి. పట్టణంలో మొత్తం 14 మద్యం దుకాణాలు నడుస్తున్నాయి. అయితే ఇందులో నాలుగు షాపుల వారు సొంత పలుకుబడితో ఎక్సైజ్ అధికారిని గుపిట్లో పెట్టుకుని ఇష్ట రజంగా దందా నడుపుతున్నట్లు సమాచారం అందింది. రాష్ట్ర ఆదాయానికి గండి కొట్టేలా కార్టలైజేషన్ ను ప్రోత్సహించే విధంగా ఎమ్మార్పీ ధరల కంటే నాలుగు షాపులు తక్కువగా విక్రయిస్తున్న ఎక్సైజ్ అధికారి చూసి చూడనట్లు వారికి స్వేచ్ఛ కల్పించడం మిగతా 10 షాపులపై ఆజమాయిషి చేస్తున్నారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఎమ్మార్పీ ధరల కంటే తక్కువగా విక్రయించి సేల్స్ పెంచుకోవడం అన్యాయమైన వాణిజ్య పద్ధతికి నిదర్శనం. ప్రభుత్వం దీనికి పూర్తిగా విరుద్ధం ఎక్సైజ్ శాఖ నిబంధనలు కూడా ఇది విరుద్ధమని చెబుతున్న అధికారి మాత్రం వారికి స్వేచ్ఛ కల్పించి వారి వద్ద మద్యం వ్యాపారం పెరిగే విధంగా తక్కువ ధరకే విక్రయిస్తున్నట్లు సమాచారం తెలుస్తుంది. ప్రజా ప్రయోజనాలకు విరుద్ధంగా ఇతర రిటైలర్లకు నష్టం కలిగించే విధంగా అన్యాయమైన వాణిజ్య పద్ధతికి శ్రీకారం చుట్టేందుకు ఇక్కడ పూర్తిస్థాయిలో అధికారి సహకరిస్తున్నట్లు ఉన్నతాధికారులకు ఫిర్యాదులు వెళ్లాయి. ఏ వ్యక్తి అయినా నియమాలు లేదా లైసెన్స్ షరతులను ఉల్లంఘించి చట్టం లేదా నియమం లేదా ఆదేశాలలోని ఏదైనా నిబంధనలను ఉల్లంఘించి ఏదైనా చర్య చేస్తే లేదా చేయకుండా వదిలేస్తే అటువంటి వ్యక్తిపై తెలంగాణ ఎక్సైజ్ సెంటర్లోని సెక్షన్ 36 (బి) అదేవిధంగా 41 కింద ప్రాసిక్యూషన్ కు బాధ్యత వహిస్తారు. ఎంఆర్పి రేట్ల కంటే తక్కువకు మద్యం అమ్మడం అన్యమైన వాణిజబద్ధతి అవుతుందని మరియు కోర్టు మరియు ప్రొడ్యూషన్ అండ్ ఎక్సైజ్ శాఖ ద్వారా శిక్ష ఆరు నెలలకు తక్కువ కాకుండా అదేవిధంగా రెండు సంవత్సరాలు జైలు శిక్ష వరకు పొడిగించే అవకాశం ఉంది అదేవిధంగా 1000 రూపాయల జరిమానా కూడా విధించ వచ్చని స్పష్టం అవుతుంది. అయినప్పటికీ ఇక్కడ ఆ నాలుగు షాపులు ఎందుకు ఈ నిబంధనను ఉల్లంఘించాయి ఇతర మద్యం దుకాణాలకు టార్గెట్గా చేసి వ్యాపారాలను దెబ్బతీయడం సరైన చర్య కాదనే వాదనలు వినిపిస్తున్నాయి. పట్టణంలోని ఓ నాలుగు షాపులు ఈ విధంగా ప్రవర్తిస్తుంటే వారి ఆగడాలను అడ్డుకోవాల్సిన అధికారి వారికి వత్తాసు పలకడమే కాకుండా మిగతా షాపుల యజమానులను బెదిరింపులకు గురి చేయడం అక్రమ కేసులు నమోదు చేస్తామని చెప్పడం లాంటి చర్యలు విషయం ఇప్పుడు ఉన్నతాధికారుల దృష్టికి వెళ్తుంది. షాద్ నగర్ ఎక్సైజ్ శాఖలో జరుగుతున్న ఇంకా అనేక కీలక విషయాలు మరిన్ని మీ ముందుకు రాబోతున్నాయి..

## షాద్ నగర్ తాలూకా మున్నూరు కాపు(పటేల్ ) సంఘం
# నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

### తాలూకాలో నూతనంగా ఎన్నికైన సర్పంచులు, డిప్యూటీ సర్పంచులు,వార్డ్ మెంబర్లకు సన్మాన కార్యక్రమం
### ముఖ్యఅతిథులుగా విచ్చేసిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, ఏసిపి లక్ష్మీనారాయణ







**ప్రజావినికిడి,(షాద్ నగర్):**
పట్టణంలోని సాయిరాజా కన్వెన్షన్ హాల్లో క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం,నాయకుల సన్మానం సందర్భంగా అధ్యక్షులు మేడగ పెంటయ్య,గౌరవాధ్యక్షులు సాయికృష్ణ మాట్లాడుతూ, మున్నూరు కాపు నూతన క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమానికి విచ్చేసి వేదికను అలంకరించిన కుల పెద్దలకు,కుల బంధువులకు అందరికీ ప్రత్యేక నమస్కారాలు తెలిపారు. మున్నూరు కాపు సంఘం నుంచి నూతనంగా ఎన్నికైన సర్పంచులు,ఉప సర్పంచ్లు,వార్డ్ మెంబర్లకు,శుభాకాంక్షలు తెలిపారు.కుల సంఘంలోని సభ్యులకు ఎలాంటి సమస్యలు ఎదురైన ప్రతి ఒక్కరు స్పందించి ఆ సమస్యను తీర్చడానికి ముందుకు రావాలని అన్నారు. సంఘ%శీ% అభివృద్ధికి ప్రతి గ్రామంలో మున్నూరు కాపు సంఘా కమిటీలను ఏర్పాటు చేసి ప్రతి నెల మీటింగ్ నిర్వహించి సంఘ సమస్యలు ఏమైనా ఉంటే సంఘ సభ్యులు చర్చించుకుని పరిష్కరించుకోవాలని అన్నారు.సమస్య తీరని ఎడల తాలూకా అధికారులను సంప్రదించి సలహాలు సూచనలు తీసుకోవాలని అన్నారు. మున్నూరు కాపు షాద్ నగర్ తాలూకా సంఘం నిర్వహించే మీటింగ్లకు తప్పనిసరిగా గ్రామాల నుండి ప్రతి ఒక్కరు హాజరై సంఘ అభివృద్ధికి తోడ్పడాలని అన్నారు. హాలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ క్యాలెండర్ అనేది కుల సంఘాల అభ్యున్నతికి,కుల బంధువుల పరిచయ వేదికకు ప్రత్యేకంగా నిలుస్తుందని మానవుని నిత్య జీవితంలో భాగమైన క్యాలెండర్ ద్వారా కులాల అభివృద్ధికి నాంది పలుకుతుందన్నారు. నూతనంగా ఎన్నికైన సర్పంచులు డిప్యూటీ సర్పంచులు వార్డ్ మెంబర్లకు పార్టీల సపోర్ట్ తో పాటు సంఘం సపోర్టు 100% ఉంటుందని అన్నారు. మున్నూరు కాపు సభ్యులు అంచలాంచలుగా ఎదిగి ఉన్నత పదవులు పొందాలని అన్నారు.సంఘం సభ్యుల్లో ఎవరైనా బీదవారు ఉన్నట్లయితే వారికి ఆర్థిక సాయం అందించడానికి గ్రామ సంఘంలతో పాటు తాలూకా సంఘం ముందుంటుందని అన్నారు.సంఘం సభ్యుల సమన్వయంతో సంగాభివృద్ధికి పాటుపడాలని అన్నారు.సంఘం సభ్యుల్లో గతంలో ఉన్న సర్పంచులు నూతనంగా ఎన్నికైన సర్పంచులకు సలహాలు సూచనలు ఇవ్వాలని అన్నారు. మున్నూరు కాపు సంఘాన్ని పార్టీలకతీతంగా ముందుకు తీసుకోవాలని అన్నారు. సేవా కార్యక్రమంలో ఎల్లప్పుడూముందుండే సంఘమేదైనా ఉందంటే అది మున్నూరు కాపు సంఘమే అని అన్నారు.ఆర్థికంగా ముందున్నప్పటికీ రాజకీయంగా వెనుకబాటుకు గురైన సంఘం మన మున్నూరు కాపు సంఘం అని అన్నారు. భవిష్యత్తులో రాజకీయ వెనుకబాటు ను అధికమించి ముందుండటానికి ప్రయత్నించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు(పటేల్) సంఘం అధ్యక్షుడు మేడిగ పెంటయ్య, గౌరవాధ్యక్షులు మంచిరేవుల సాయికృష్ణ,గండు నారాయణ,ఇ.శ్రీనివాస్,మల్చలం మురళి,పడకంటి శ్రీశైలం,దామోదర్,మల్చలం రమేష్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ కరుణాకర్,అశోక్, దివాకర్ తదితరులు పాల్గొన్నారు. అనంతరంనూతనంగా ఎన్నికైన ప్రజా ప్రతినిధులను ఘనంగా సన్మానించారు. సన్మానం పొందిన వారిలో సర్పంచులు కొండారెడ్డిపల్లి సర్పంచ్ పల్లె ఆనంద్ కుమార్,జకారం సర్పంచ్ నాయినోన్పల్లి చంద్రశేఖర్, జిల్లెడు సర్పంచ్ బేకేం మౌనిక శశిధర్,ముష్టిపల్లి సర్పంచ్ కన్నా జంగయ్య,వీరన్నపల్లి సర్పంచ్ ఆశిపల్లి లక్ష్మమ్మ,ఉప సర్పంచ్లు,సంతాపూర్ ఉపసర్పంచ్ బిజారం అంజయ్య, హాజీపల్లి ఉపసర్పంచ్ ఇస్నాతి గంగాధర్,ముష్టిపల్లి ఉప సర్పంచ్ కన్నా మల్లేష్,అల్వాల ఉప సర్పంచ్ తిరుమలరెడ్డి మల్లేష్ వార్డు సభ్యులు కుల పెద్దలు,సోదరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## 20 రోజులు అసెంబ్లీ పెట్టాలి: ఏలేటి డిమాండ్

హైదరాబాద్:**డిసెంబర్28ప్రజావినికిడి,:**
ప్రజా సమస్యలు అనేక సంఖ్యలో ఉన్నాయి కాబట్టి సవివరంగా చర్చించి పరిష్కరించేందుకు అసెంబ్లీ సమావేశాలను కనీసం ఇరవై రోజులైనా నిర్వహించాలని బిజెపి శాసనసభాపక్షం నాయకుడు ఏలేటి మహేశ్వర్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గతంలో వర్షాకాల సమావేశలను కేవలం ఒక్క రోజుకే పరిమితం చేసిన ఘనత ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డికే దక్కిందని ఆయన ఆదివారం విలేకరుల సమావేశంలో విమర్శించారు. ప్రజా సమస్యలపై చర్చించి పరిష్కారానికి కృషి చేయాల్సిన వేదిక అసెంబ్లీ అని ఆయన తెలిపారు. ఇప్పుడు శీతాకాల సమావేశాల విషయంలో కూడా ప్రభుత్వం స్పష్టత ఇవ్వడం లేదన్నారు. %నూశ్రీంశీ =ముం% - నేటి నుంచి అసెంబ్లీ శీతాకాల సమావేశాలు %నూ౦జవతీఅంవవఎవత్% రైతుల ఆత్మహత్యలు కొనసాగుతున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. రుణ మాఫీ పూర్తిగా అమలు కాలేదని, వరదల వల్ల పంట నష్టం జరిగినా సరైన పరిహారం అందలేదని ఆయన విమర్శించారు. అసెంబ్లీ సాక్షిగా ఆరు గ్యారంటీలకు చట్టబద్ధత కల్పిస్తామని ప్రకటించినా ఇంత వరకూ ఒక్క బిల్లునూ ఆమోదించలేదని ఏలేటి విమర్శించారు. సాగు నీటి సమస్యలు తీవ్రంగా ఉన్నాయని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండేళ్ళు అయినా ఇంత వరకు కృష్ణా, గోదావరి బేసిన్లపై అసెంబ్లీలో సమగ్ర చర్చ చేపట్టలేదని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ఇచ్చిన నలభై హామీలను ప్రజలు విశ్వసించి అధికారం కట్టబెట్టారని ఏలేటి మహేశ్వర్ రెడ్డి తెలిపారు. కాబట్టి వీటన్నింటిపై చర్చించేందుకు అసెంబ్లీ సమావేశాలను కనీసం ఇరవై రోజులు నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు.

# గాడ్సే సపోర్టర్స్ నుంచి నేర్చుకోవాల్సిందేమీ లేదు

**న్యూఢిల్లీ, డిసెంబర్ 28:** ఆర్ఎస్ఎస్, జన సంఘ్, బీజేపీలను కొనియాడుతూ శనివారం ఉదయం చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ సీనియర్ నేత దిగ్విజయ్ సింగ్ యూటర్న్ తీసుకున్నారు. ప్రతీ సంస్థ క్రమశిక్షణా యుతంగా బలోపేతం కావాలనే కోణంలోనే తాను ఆ కామెంట్స్ చేశానని ఆయన ఆదివారం స్పష్టం చేశారు. నాథూరామ్ గాడ్సే మద్దతుదారుల నుంచి నేర్చుకోవాల్సింది ఏమీ లేదని దిగ్విజయ్ తేల్చిచెప్పారు. గత 50 ఏళ్లుగా కాంగ్రెస్‌లో ఉంటూ మతతత్వ శక్తులపై పోరాడుతున్న తాను, ఇకపైనా ఆర్ఎస్ఎస్ సైద్ధాంతిక భావజాలాన్ని వ్యతిరేకించి తీరుతానని వెల్లడించారు.ఆర్ఎస్ఎస్, జన సంఘ్‌ల బలమైన వ్యవస్థాగత నిర్మాణాన్ని మాత్రమే తాను ప్రశంసించానని ఆయన పేర్కొన్నారు. సైద్ధాంతికపరంగా సదా బీజేపీ, ఆర్ఎస్ఎస్‌లకు వ్యతిరేకంగానే నిలబడతానన్నారు. ఆర్ఎస్ఎస్‌ను దిగ్విజయ్ సింగ్ కొనియాడటంపై కాంగ్రెస్ నేతల్లో భిన్న, విభిన్న అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. ఈనేపథ్యంలో తాజాగా ఆదివారం ఆయన తన వ్యాఖ్యలపై వివరణ ఇచ్చారు. 'ఆర్ఎస్ఎస్‌లో క్రమశిక్షణకు ఉండే ప్రాముఖ్యత గురించి ఏమంటారు?' అని విలేకరులు ప్రశ్నించగా, 'నాథూరాం గాడ్సే లాంటి హంతకుల నుంచి నేర్చుకోవాల్సిన అవసరం లేదు' అని దిగ్విజయ్ బదులిచ్చారు.గాంధీజీ కాంగ్రెస్‌కు, గాడ్సే ఆర్ఎస్ఎస్ ఏం నేర్పగలదు ? : పవన్ ఖేడాదిగ్విజయ్ వ్యాఖ్యలపై కాంగ్రెస్ మీడియా, ప్రచార విభాగం ఛైర్మన్ పవన్ ఖేడా ఆదివారం ఘాటుగా స్పందించారు. ఆయన కూడా ఆర్ఎస్ఎస్‌కు, నాథూరాం గాడ్సేతో లింకు పెడుతూ మాట్లాడారు. గాంధీజీ స్థాపించిన కాంగ్రెస్‌కు, గాడ్సే భావజాలంతో ఏర్పడిన ఆర్ఎస్ఎస్ ఏం నేర్పగలదు అని పవన్ ఖేడా ప్రశ్నించారు. ఆర్ఎస్ఎస్ నుంచి నేర్చుకోదగిన అంశమేదీ లేదన్నారు.దిగ్విజయ్ వ్యాఖ్యల్లో తప్పేమీ లేదు- కాంగ్రెస్ వ్యవస్థాగత బలోపేతం అత్యవసరం :



థరూర్ దిగ్విజయ్ వ్యాఖ్యలకు కాంగ్రెస్ ఎంపీ శశి థరూర్ మద్దతు ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీ వ్యవస్థాగత బలోపేతాన్ని ఆశిస్తూ దిగ్విజయ్ చేసిన వ్యాఖ్యల్లో తప్పేమీ లేదన్నారు. వాస్తవానికి కాంగ్రెస్‌ను వ్యవస్థాగతంగా బలోపేతం చేయాల్సిన అత్యవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. ఆదివారం కాంగ్రెస్ పార్టీ 140వ వ్యవస్థాపక దినోత్సవానికి థరూర్ హాజరయ్యారు. ఈసందర్భంగా విలేకరులు అడిగిన పలు ప్రశ్నలకు ఆయన బదులిచ్చారు.'దిగ్విజయ్‌తో మాట్లాడారా ?'అని విలేకరులు ప్రశ్నించగా, 'దిగ్విజయ్, నేను మంచి స్నేహితులం. మేం మాట్లాడుకుంటూనే ఉంటాం. కాంగ్రెస్ వ్యవస్థాగతంగా బలోపేతం కావాల్సిన అవసరం ఉంది. అందులో సందేహమేం లేదు' అని థరూర్ చెప్పారు. 'ఈ వ్యవస్థాపక దినోత్సవం కాంగ్రెస్‌కు చాలా ముఖ్యమైంది. గత 140 ఏళ్ల కాంగ్రెస్ చరిత్ర నుంచి పార్టీ చాలా నేర్చుకోవచ్చు. పార్టీలో అంతర్గత క్రమశిక్షణకు అత్యధిక ప్రాధాన్యతను ఇవ్వాలి. సొంత అనుభవాల నుంచి నేర్చుకోవడంపై కాంగ్రెస్ ఫోకస్ పెట్టాలి' అని ఆయన పేర్కొన్నారు.నిజం అనే బాంబును దిగ్విజయ్ జారవిడిచారు : బీజేపీరాహుల్ గాంధీ నాయకత్వాన్ని బహిరంగంగా వ్యతిరేకిస్తూనే కాంగ్రెస్ నేత దిగ్విజయ్ సింగ్ అలాంటి వ్యాఖ్యలు చేసి ఉండొచ్చని బీజేపీ అధికార ప్రతినిధి సీఆర్ కేశవన్ అన్నారు. దిగ్విజయ్ జారవిడిచిన నిజం అనే షాకింగ్ బాంబుకు స్పందించే సత్తా రాహుల్‌గాంధీకి ఉందా అని ఆయన ప్రశ్నించారు. కాంగ్రెస్‌ను ఒకే ఒక కుటుంబం నియంతృత్వంతో నడుపుతున్న తీరును దిగ్విజయ్ వ్యాఖ్యలు బట్టబయలు చేశాయన్నారు. కాంగ్రెస్ పార్టీ అధినాయకత్వం నిరంకుశంగా వ్యవహరిస్తున్న తీరు ఇప్పుడు అందరికీ తెలిసిపోయిందని విమర్శించారు. ఈమేరకు ఎక్స్ వేదికగా సీఆర్ కేశవన్ ట్వీట్ చేశారు.ఇంతకీ దిగ్విజయ్ చేసిన వ్యాఖ్యలేంటి ?శనివారం రోజు కాంగ్రెస్ సీనియర్ నేత దిగ్విజయ్ సింగ్ ఎక్స్ వేదికగా సంచలన ట్వీట్ చేశారు. అందులో ఒక కీలకమైన ఫొటోను ఆయన బీజేపీ అగ్రనేత ఎల్‌కే అద్వాణీ వద్ద ప్రధాని మోదీ కూర్చొని ఉన్నారు. ఈ ఫొటోను తాను 'క్వోరా' అనే వెబ్‌సైట్ నుంచి సేకరించానని ట్వీట్‌లో దిగ్విజయ్ ప్రస్తావించారు. దీన్ని చూసి చాలా ప్రభావితం అయ్యానన్నారు. ఆర్ఎస్ఎస్ మూలాలు ఎంత బలంగా ఉంటాయో ఈ ఫొటోను బట్టి అర్థం చేసుకోవచ్చన్నారు. ముఖ్య నేతల పాదల చెంత కూర్చున్న ఒక ఆర్ఎస్ఎస్ స్వయం సేవకుడు, బీజేపీ సాధారణ కార్యకర్త రాష్ట్ర సీఎం, దేశ పీఎం అయ్యారని దిగ్విజయ్ కొనియాడారు. వ్యవస్థాగత బలం అంటే ఇదే అని ఆయన కితాబిచ్చారు.

# అత్యాచారం కేసులో బాధితురాలికి బెదిరింపులు

**మధ్యప్రదేశ్ :** మధ్యప్రదేశ్ కు చెందిన ఓ రాజకీయ నాయకుడిపై స్థానిక మహిళ అత్యాచార ఆరోపణలు చేయడం కలకలానికి దారి తీసింది. సత్నా జిల్లాలో ఈ ఘటన చోటుచేసుకుంది. స్థానిక బీజేపీ కౌన్సిలర్ భర్త తనపై అఘాయిత్యానికి ఒడిగట్టి, వీడియోలో రికార్డు కూడా చేశాడని మహిళ ఆరోపించింది రామ్‌పూర్ బాఘేలన్ నగర్ పరిషత్‌లో బీజేపీ కౌన్సిలర్‌గా ఉన్న మహిళ భర్త అశోక్ సింగ్ బాధిత మహిళను బెదిరిస్తున్నట్టు ఉన్న వీడియో ప్రస్తుతం



తెగ వైరల్ అవుతోంది. అతడి బెదిరింపులను రికార్డు చేసిన నెట్టింట పెడతానని బాధితురాలు హెచ్చరించగా అశోక్ సింగ్ లక్ష్య పెట్టలేదు. 'నాకేమీ అవుతుంది? ఏమీ కాదు. ఎవరికైనా ఫిర్యాదు చేసుకో. నాకేమీ జరగదు' అంటూ బాధితురాలిపై బెదిరింపులకు దిగినట్టు వీడియోలో రికార్డయ్యింది. ఆ సమయంలో మహిళ రోదిస్తున్న వైనం కూడా వీడియోలో వినిపించింది.సోమవారం బాధితురాలు జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేసింది. ఆరు నెలల క్రితం అశోక్ సింగ్ తనపై అఘాయిత్యానికి పాల్పడ్డాడని ఫిర్యాదులో పేర్కొంది. తన భద్రత, కుటుంబ భద్రత కోసం ఇంతకాలం మౌనంగా ఉండిపోవాల్సి వచ్చిందని తెలిపింది. ఘటన రోజు అశోక్ సింగ్ తన ఇంట్లోకి వచ్చి కత్తితో బెదిరించి దారుణానికి ఒడిగట్టాడని చెప్పింది. వీడియోలో రికార్డు కూడా చేశాడని ఫిర్యాదు చేసింది. ఈ ఘటన గురించి ఎవరికైనా చెబితే తన కుటుంబాన్ని అంతమొందిస్తానని బెదిరించాడని కూడా పేర్కొంది. డిసెంబర్ 20న మరోసారి తనను వేధించాడని పేర్కొంది. చెప్పినట్టు చేయకపోతే తన వీడియోను బయట పెడతానని బెదిరించాడని ఆవేదన వ్యక్తం చేసింది. అశోక్ సింగ్‌కు నేర చరిత్ర ఉందని, గతంలో ఒకసారి జిల్లా నుంచి బహిష్కరణకు కూడా గురయ్యాడని తెలిపింది. నిత్యం తన షాపునకు వచ్చి బెదిరింపులకు దిగుతాడని చెప్పింది. భీతావహం సృష్టిస్తున్నాడని తెలిపింది. ఐదు రోజుల క్రితమే ఫిర్యాదు చేసినా పోలీసులు పట్టించుకోలేదని కూడా పేర్కొంది. కాగా, ఈ ఘటనపై దర్యాప్తు ప్రారంభించామని పోలీసులు తెలిపారు.

# భారత్‌లోకి ఉస్మాన్ హాదీ హత్య కేసు అనుమానితులు

**బంగ్లాదేశ్ :** బంగ్లాదేశ్‌లో ఇటీవల హింసకు కారణమైన రాజకీయ కార్యకర్త ఉస్మాన్ హాదీ హత్య కేసులోని ఇద్దరు ప్రధాన అనుమానితులు భారత్‌కు పారిపోయారని ఢాకా పోలీసులు ఆరోపించారు. మేఘాలయా రాష్ట్ర సరిహద్దుల మీదుగా భారత్ లోకి పారిపోయినట్లు వెల్లడించారు. స్థానికుల సాయంతో నింది తులు ఫైసల్ కరీమ్ మసూద్, అలంఘీర్ షేక్‌లు హల్వాఘాట్ ద్వారా భారత్‌లోకి చొరబడ్డట్లు వివరించారు. అనంతరం వారిని పూర్తి, సామీ అనే ఇద్దరు భారతీయులు టాక్సీలో మేఘాల యాలోని టురాసిటీకి చేర్చారని తమకు నిఘా వర్గాల సమాచా రం అందిందన్నారు. నిందితులకు సాయం చేసిన ఆ ఇద్దరు భారతీయులు గతంలో భారత పోలీసుల అదుపులో ఉండేవారని తమకు తెలిసిందన్నారు. నిందితులను అరెస్టు చేసి తమకు అప్పగించాలని భారత అధికారులతో అన్ని విధాలా సంప్రదిం పులు జరుపుతున్నామని ఢాకా పోలీసులు తెలిపారు. అయితే, వీరిద్దరు ఎప్పుడు భారత్?కు పారిపోయారనే విషయాన్ని పోలీసులు దాటవేశారు. అటు భారత అధికారులు సైతం ఈ విషయంపై ఎలాంటి వ్యాఖ్యలు చేయలేదు.హాదీ హత్యకు పాల్పడిన నిందితులు ఫైసల్ కరీమ్ మసూద్, అలంఘీర్ షేక్‌లు స్థానికుల సాయంతో మేఘాలయలోని హల్వాఘాట్ ద్వారా భారత్‌లోకి చొరబడ్డారు. మాకు అందిన నిఘా వర్గాల సమాచారం భారత్?లోకి ప్రవేశించిన వీరికి పూర్తి అనే వ్యక్తి సాయం చేశాడు. ఆ తర్వాత సామీ అనే వ్యక్తి టాక్సీలో



మేఘాలయాలోని టురాసిటీకి చేర్చారు. నిందితులకు సాయం చేసిన ఆ ఇద్దరు భారతీయులు గతంలో భారత పోలీసుల అదుపులో ఉండేవారు. నిందితులను అరెస్టు చేసి తమకు అప్పగించాలని భారత అధికారులతో అన్ని విధాలా సంప్రదింపులు జరుపుతున్నాం.

**– ఎస్ఎన్ నజ్రుల్ ఇస్లాం, ఢాకా అదనపు కమిషనర్**

బంగ్లాలో షేక్ హసీనా ప్రభుత్వం కూలిపోవడంలో హాదీ కీలక పాత్ర పోషించారు. భారత వ్యతిరేకి అయిన హాదీ, ఝల్‌కాతీ జిల్లాలో 1994లో జన్మించాడు. చిన్ననాటి నుంచే ఉద్యమ భావజాలంతో ఉండే ఉస్మాన్, విద్యార్థి నాయకుడిగా ఇంక్విలాబ్ మంచ్ రాజకీయ సంస్థలో కన్వీనర్‌గా కీలక బాధ్యతలు చేపట్టాడు. వచ్చే ఏడాది బంగ్లా ఎన్నికల్లో పోటీ చేసేందుకు సిద్ధయ్యారు. ఈ నేపథ్యంలో డిసెంబర్ 12న దుండగులు కాల్పులు జరిపారు. హాదీ ఆటోలో వెళ్తుండగా గుర్తుతెలియని వ్యక్తులు బైక్‌పై వచ్చి అతి సమీపం నుంచి అతడిపై కాల్పులు జరిపారు. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన హాదీని ఢాకా మెడికల్ కాలేజీ ఆసుపత్రికి, పరిస్థితి విషమించడంతో అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం సింగపూర్‌కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ హాదీ ప్రాణాలు విడిచాడు. దీంతో బంగ్లాదేశ్?లో మరోసారి భారత వ్యతిరేక ఆందోళనలు తీవ్రమయ్యాయి. మైమన్‌సింగ్‌లో హిందూ యువకుడు దీపూ చంద్రదాస్‌ను దారుణంగా దుండగులు హత్యచేశారు. అంతకు ముందు యువనేత ఉస్మాన్ హాదీ హత్యపై అతడి సోదరుడు ప్రభుత్వంలోని కీలక వ్యక్తుల హస్తం ఉన్నట్లు తీవ్ర ఆరోపణలు చేశారు. "ఉస్మాన్ హాదీని మీరే (యూనస్ ప్రభుత్వాన్ని ఉద్దేశిస్తూ) చంపేశారు. దీనిని ఉపయోగించుకొని వచ్చే ఏడాది జరగాల్సిన ఎన్నికలు రద్దు చేయాలని చూస్తున్నారు. నా సోదరుడి హత్యపై వేగంగా దర్యాప్తు జరిపి హంతకులను పట్టుకోవాలి. హాదీకి న్యాయం జరగకపోతే, మీరు కూడా ఏదో ఒకరోజు బంగ్లాదేశ్‌ను వీడి పారిపోవాల్సిన పరిస్థితి వస్తుంది జాగ్రత్త!" అని ఉస్మాన్ హాదీ సోదరుడు ఒమర్ హెచ్చరించాడు.

# 140 ఘనంగా కాంగ్రెస్ 140వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**న్యూఢిల్లీ, డిసెంబర్ 28:** భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ 140వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఇవాళ (డిసెంబర్ 28)న ఢిల్లీలోని ఇందిరా భవన్‌లో ఘనంగా జరుపుకుంది. పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పార్లమెంటరీ పార్టీ చైర్‌పర్సన్ సోనియా గాంధీ, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, కేసీ వేణుగోపాల్ తదితర సీనియర్ నాయకులు పాల్గొన్నారు.జెండా ఆవిష్కరణ తర్వాత పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడిన ఖర్గే.. బీజేపీ, ఆర్ఎస్ఎస్‌పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పాలనలో దేశంలో అనేక చరిత్రాత్మక మార్పులు వచ్చాయని, గ్రీన్ రివల్యూషన్, వైట్ రివల్యూషన్ వంటి కార్యక్రమాలతో దేశాన్ని మార్చామని చెప్పుకొచ్చారు.'కాంగ్రెస్ పని అయిపోయిందని విమర్శిస్తున్నారు. మా శక్తి తగ్గింది కావచ్చు.. కానీ పోరాటం ఆగలేదు' అంటూ ఖర్గే స్పష్టం చేశారు. మోదీ ప్రభుత్వం కాంగ్రెస్ హయాంలో స్థాపించిన సంస్థలను నిర్వీర్యం చేస్తోందని, ప్రజల అధికారాలను ఆర్ఎస్ఎస్ లాక్కోవడానికి ప్రయత్నిస్తోందని ఆరోపించారు.కాంగ్రెస్ ఎప్పుడూ మతం పేరుతో ఓట్లు అడగలేదని, ప్రజలను ఐక్యం చేస్తుందని.. అయితే బీజేపీ విడదీస్తోందని విమర్శించారు. 'ఎన్నికల గురించి కాదు.. దేశం కోసమే మా పోరాటం' అంటూ ఖర్గే వెల్లడించారు. దేశవ్యాప్తంగా కాంగ్రెస్ శ్రేణులు వివిధ రాష్ట్రాల్లో ఈ వేడుకలను జరుపుకుంటున్నాయి.

# 2025లో సుప్రీంకోర్టు కీలక తీర్పులు న్యాయ వ్యవస్థలో సంచలనాలు ఇవే

**న్యూఢిల్లీ:** ఒకవైపు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిపై చెప్పు విసిరిన ఘటన, మరోవైపు ఒక సిట్టింగ్ జడ్జి నివాసంలో నోట్ల కట్టల గుర్తింపు, ఇంకోవైపు కీలక రాజకీయ, సామాజిక తీర్పులు, వెరసి 2025వ సంవత్సరం భారత న్యాయవ్యవస్థలో ప్రత్యేకంగా నిలిచి పోయింది. గవర్నర్లు, రాష్ట్రపతి అధికారాల నుంచి వక్ఫ్ చట్టం వరకు, న్యాయమూర్తుల ఆస్తుల వెల్లడి నుంచి డిజిటల్ నేరాల కట్టడి వరకు సుప్రీంకోర్టు వెలువరించిన చరిత్రాత్మక తీర్పులు, ఈ ఏడాది జరిగిన సంచలన పరిణామాలపై 'ఈటీవీ భారత్' అందిస్తున్న 'ఇయర్ ఎండర్-2025' మీకోసం.ఈఏడాది ముగ్గురు సీజేఐలు భారత సుప్రీంకోర్టు చరిత్రలో 2025 ఒక అసాధారణమైన సంవత్సరంగా నిలిచిపోయింది. సాధారణంగా ఒక ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) కనీసం ఏడాది నుంచి రెండేళ్ల వరకు పదవిలో కొనసాగుతారు. కానీ 2025లో మాత్రం ఒకే ఏడాదిలో ముగ్గురు ప్రధాన న్యాయమూర్తులు సీజేఐగా బాధ్యతలు నిర్వహించారు.జస్టిస్ సంజీవ్ ఖన్నా సీజేఐగా 13 మే 2025న పదవీ విరమణ చేశారు. జస్టిస్ సంజీవ్ ఖన్నా తర్వాత జస్టిస్




గవాయ్ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు స్వీకరించారు. జస్టిస్ గవాయ్ ఈ ఏడాది 23న పదవీవిరమణ పొందారు. జస్టిస్ గవాయ్ తర్వాత జస్టిస్ సూర్యకాంత్ సీజేఐగా ప్రమాణ స్వీకారం చేశారు. ప్రస్తుతం ఆయన సీజేఐగా కొనసాగుతున్నారు. జస్టిస్ ఖన్నా, జస్టిస్ గవాయ్ తాము రిటైర్మెంట్ తర్వాత ఎటువంటి ప్రభుత్వ పదవులను తీసుకోబోమని ప్రకటించి న్యాయవ్యవస్థ స్వతంత్రతను చాటారు. అలాగే న్యాయవ్యవస్థలో పారదర్శకత కోసం తమ ఆస్తుల వివరాలను బహిరంగంగా వెబ్‌సైట్‌లో ఉంచడం మొదలు పెట్టారు.న్యాయమూర్తి నివాసంలో నగదు కలకలందిల్లీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్ వర్మ అధికారిక నివాసంలో జరిగిన ఈ ఘటన న్యాయవ్యవస్థలో పెను సంచలనాన్ని సృష్టించింది. మార్చి 14న హోలీ రోజున దిల్లీలోని జస్టిస్ వర్మ బంగ్లాలో అగ్నిప్రమాదం సంభవించింది. మంటలను ఆర్పేందుకు వచ్చిన ఫైర్ సిబ్బంది, పోలీసులు అక్కడ నిల్వ ఉంచిన భారీ ఎత్తున కాలిన నోట్ల కట్టలను గుర్తించారు. అప్పటి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా ఈ ఉదంతాన్ని తీవ్రంగా పరిగణించారు. న్యాయవ్యవస్థలో పారదర్శకత కోసం, ఆ నగదుకు సంబంధించిన ఫొటోలను సుప్రీంకోర్టు వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయడం విశేషం.

# పార్టీ బలోపేతాన్ని నేనూ కోరుకుంటున్నా



**న్యూఢిల్లీ:** బీజేపీ-ఆరెస్సెస్ లకు ఉన్న సంస్థాగత బలాన్ని మెచ్చుకుంటూ.. కాంగ్రెస్ శక్తిమంతం కావాల్సి ఉందని అభిప్రాయపడుతూ.. సీనియర్ నేత దిగ్విజయ్ సింగ్ చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపుతున్నాయి. ఆయన వ్యాఖ్యలను సొంత పార్టీ నేతలైన కాంగ్రెస్ పార్టీ నేతలు తప్పుపడుతున్నారు. ఈ నేపథ్యంలో దిగ్విజయ్ వ్యాఖ్యలకు కాంగ్రెస్ పార్టీకి చెందిన మరో నేత శశిథరూర్ మద్దతు పలికారు.కాంగ్రెస్ పార్టీ 140వ వ్యవస్థాపక దినోత్సవం జరుపుకుంటున్న నేపథ్యంలో థరూర్ వ్యాఖ్యలు ఆ పార్టీ వర్గాల్లో చర్చకు దారితీశాయి. దిగ్విజయ్ వ్యాఖ్యలను విలేకరులు ప్రస్తావించగా.. కావాలని తాను కూడా కోరుకుంటున్నట్లు థరూర్ తెలిపారు. దీనిపై ఎలాంటి చర్చ అవసరం లేదన్నారు. ఏ పార్టీలో అయినా క్రమశిక్షణ అవసమన్నారు. నేడు పార్టీకి చాలా ముఖ్యమైన రోజని, మనకు 140 ఏళ్ల చరిత్ర ఉందని, పార్టీ నుంచి మనం ఎంతో నేర్చుకోవచ్చని చెప్పారు.కాగా శనివారం ప్రధాని మోదీకి చెందిన పాత ఫొటోను దిగ్విజయ్ సోషల్ మీడియాలో పంచుకున్నారు. ఆరెస్సెస్‌లో సామాన్య కార్యకర్త నుంచి ప్రధానిగా మోదీ ఎదిగిన విధానాన్ని ఆయన కొనియాడారు. ఇది బీజేపీ-ఆరెస్సెస్‌కు ఉన్న సంస్థాగతమైన శక్తి అని అభివర్ణించారు. ఈ పోస్టుపై తర్వాత ఆయన మాట్లాడుతూ.. బీజేపీ-ఆరెస్సెస్‌కు తాను వ్యతిరేకి నన్నారు. కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయి నుంచి బలోపేతం చేసుకోవాల్సిన అవసరం ఉందని చెప్పారు.

# ఆపరేషన్ సిందూర్ సమయంలో బంకర్‌లోకి వెళ్లి దాక్కోమన్నారు

**పాకిస్తాన్ :** ఈ ఏడాది ఏప్రిల్ 22న పహల్గామ్‌లో జరిగిన ఉగ్రవాద దాడికి ప్రతీకారంగా పాకిస్థాన్‌పై భారతదేశం ఆపరేషన్ సిందూర్ పేరుతో దాడికి దిగిన సంగతి తెలిసిందే. ఆపరేషన్ సిందూర్ పాక్ నాయకత్వానికి తీవ్ర ఆందోళన కలిగించిందనే విషయం తాజాగా బయటకు వచ్చింది. మే నెలలో జరిగిన ఆపరేషన్ సిందూర్ గురించి పాక్ అధ్యక్షుడు ఆసిఫ్ అలీ జర్దారీ తాజాగా మాట్లాడారు. శనివారం జరిగిన ఒక బహిరంగ కార్యక్రమంలో జర్దారీ మాట్లాడారు.భారత్ ఆపరేషన్ సిందూర్ ప్రారంభించిన నేపథ్యంలో బంకర్‌లోకి వెళ్లి దాక్కోవాలని సైన్యం తనకు సూచించిన మాట వాస్తవమేనని జర్దారీ అంగీకరించారు. 'ఆపరేషన్ సిందూర్ పేరుతో భారత్ దాడులు చేస్తోంది. యుద్ధం ప్రారంభమైంది. బంకర్‌లోకి వెళదాం అని మిలిటరీ సెక్రటరీ నా దగ్గరకు వచ్చి చెప్పారు' అని జర్దారీ బహిరంగ సభలో మాట్లాడుతూ వెల్లడించారు. అయితే మిలిటరీ సెక్రటరీ సలహాను తాను తిరస్కరించానని జర్దారీ తెలిపారు .మే 7వ తేదీ తెల్లవారుజామున పాకిస్తాన్ సైనిక స్థావరాలను లక్ష్యంగా చేసుకుని భారతదేశం ఆపరేషన్ సిందూర్‌ను ప్రారంభించింది . పాకిస్థాన్ , పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని తొమ్మిది ఉగ్రవాద శిబిరాలపై దాడులు చేసి వాటిని



ధ్వంసం చేసింది. ఆ తర్వాత తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు తలెత్తాయి. సరిహద్దులో పాక్ కాల్పులను తీవ్రతరం చేసింది. భారతదేశం నియంత్రణ రేఖ వెంబడి గట్టిగా ప్రతిస్పందించింది. ఈసారి బెంగాల్ అసెంబ్లీ ఎన్నికలు ఎలా జరగబోతున్నాయి ? అనే దానిపై ఇప్పుడు రాజకీయ వర్గాల్లో ప్రధాన చర్చ నడుస్తోంది. అయితే, గత కొన్ని నెలల్లో జరిగిన పలు ఘటనలను నిశితంగా పరిశీలిస్తే, ఈసారి కూడా రక్తపాతం జరిగే అవకాశాల్ని తోసిపుచ్చలేం అనిపిస్తోంది. ఈ ఏడాది (2025) చివరి రెండు నెలల్లో (నవంబర్, డిసెంబర్) రాజకీయ ప్రతీకార చర్యలకు ఐదుగురి ప్రాణాలు బలయ్యాయి. దక్షిణ 24 వరగణాలలోని జాయ్‌నగర్‌లో ఉన్న మహిష్మరి ప్రాంతంలో నవంబర్ 6న రాత్రి టీఎంసీ కార్యకర్త జయంత మండల్‌ను నరికి చంపారు. ముర్షిదాబాద్‌లోని బహరంపూర్‌లో నవంబర్ 28న హయతుల్లా షేక్ అనే టీఎంసీ కార్యకర్తను హత్య చేశారు. ఇది కాంగ్రెస్ కార్యకర్తల పనే అని హయతుల్లా బావమరిది ఐజుద్దీన్ ఆరోపించాడు.డిసెంబరు 5న బీర్భూమ్ జిల్లా పాటిసర గ్రామానికి చెందిన టీఎంసీ బూత్ అధ్యక్షుడు రాజ్‌బిహారి సర్దార్ అలియాస్ దోదాన్ (50)ను హత్య చేశారు. అయితే ఈ వ్యవహారంలో నలుగురు టీఎంసీ కార్యకర్తలే నిందితులు. టీఎంసీలో జరిగిన ఆధిపత్య పోరే ఈ హత్యకు కారణమని అంటున్నారు. బీర్భూమ్ జిల్లా ధోల్తేకూరి గ్రామానికి చెందిన టీఎంసీ కార్యకర్త 50 ఏళ్ల మదన్ లోహర్ కొన్ని రోజుల పాటు కనిపించకుండా పోయాడు. అయితే ఆ ఇరు దేశాల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదిరింది.

# ఎన్నికల్లో గ్యాంగ్‌స్టర్ నామినేషన్

**మహారాష్ట్ర:** ముఖం కనిపించకుండా నల్లని వస్త్రాన్ని కప్పి.. చేతులనూ తాళ్లతో కట్టేసి అతడిని పోలీసులు సినీఫక్కీలో తీసుకొచ్చారు. ఆ తరువాత అతడు దర్జాగా స్థానిక సంస్థల ఎన్నికల్లో నిలిచేందుకు నామినేషన్ దాఖలు చేశాడు. ఈ నాటకీయ ఘటన మహారాష్ట్రలోని పుణెలో చోటుచేసుకుంది. ఓ హత్య కేసులో నిందితుడిగా ఉన్న గ్యాంగ్‌స్టర్ బంధు అండేకర్ తాజాగా ఇలా నామినేషన్ దాఖలు చేశాడు ఆయుష్ కోమ్కర్ అనే వ్యక్తి హత్య కేసులో బంధు అలియాస్ సూర్యకాంత్ రాణోజీ అండేకర్ నిందితుడిగా ఉన్నారు. సెప్టెంబర్ 5న ఆయుష్ నానా పేఠ్ ప్రాంతంలో హత్యకు గురయ్యాడు. అతడిపై కాల్పులు జరపడంతో మృతి చెందాడు. ఆయుష్ కోమ్కర్ తండ్రి పేరు గణేశ్ కోమ్కర్. బంధు అండేకర్ తనయుడు వనరాజ్ అండేకర్ హత్య కేసులో ఆయన నిందితుడిగా ఉన్నారు. వనరాజ్ గతంలో ఎన్సీపీ తరపున కార్పొరేటర్‌గా ఉన్నారు. ప్రస్తుతం బంధు జ్యుడీషియల్ కస్టడీలో ఉన్నారు. ఇదే కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న బంధు అండేకర్ సోదరి సోనాలీ అండేకర్, మరో బంధువు లక్ష్మీ అండేకర్ కూడా నామినేషన్లు దాఖలు చేశారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# పాకిస్తాన్‌కు భారీ షాక్ టీ20 ప్రపంచకప్ నుంచి డేంజరస్ బౌలర్ ఔట్



డిసెంబర్ 15న తన బిగ్ బాష్ లీగ్ కెరీర్‌ను ప్రారంభించిన రోజున షాహీన్ అఫ్రిదికి ఏదీ సరిగ్గా జరగలేదు. సిమండ్స్ స్టేడియంలో బ్రిస్బేన్ హీట్ వర్సెస్ మెల్బోర్న్ రెనెగేడ్స్ మధ్య జరిగిన మ్యాచ్‌లో చెత్త గణాంకాలతో తీవ్రంగా నిరాశపరిచాడు. ఈ ఎడమచేతి వాటం బౌలర్ చాలా అంచనాల మధ్య బీబీఎల్‌లోకి వచ్చాడు. అలాగే, తోటి పాకిస్తాన్ అంతర్జాతీయ ఆటగాడు మొహమ్మద్ రిజ్వాన్ కూడా రెనెగేడ్స్ తరపున తన టోర్నమెంట్‌లోకి అరంగేట్రం చేశాడు. వచ్చే ఏడాది జరగనున్న ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026కు సిద్ధమవుతున్న పాకిస్తాన్ జట్టుకు ఊహించని షాక్ తగిలింది. ఆ జట్టు ప్రధాన పేసర్, మాజీ కెప్టెన్ షాహీన్ షా అఫ్రిదీ ఆస్ట్రేలియాలో జరుగుతున్న బిగ్ బాష్ లీగ మ్యాచ్‌లో గాయపడ్డాడు. ఈ గాయం కారణంగా అతను మైదానం నుంచి కుంటుకుంటూ వెళ్లడం ఇప్పుడు పాక్ అభిమానులను, క్రికెట్ బోర్డును తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది.అసలేం జరిగిందంటే?..ఆస్ట్రేలియా వేదికగా జరుగుతున్న బిగ్ బాష్ లీగ్‌లో బ్రిస్బేన్ హీట్ జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తున్న షాహీన్ అఫ్రిదీ, శనివారం అడిలైడ్ స్ట్రైకర్స్‌తో జరిగిన మ్యాచ్‌లో గాయపడ్డాడు.గాయం తీవ్రత..స్ట్రైకర్స్ ఇన్నింగ్స్ 14వ ఓవర్‌లో జేమీ ఓవర్టన్ కొట్టిన బంతిని ఆపే క్రమంలో మిడ్-ఆన్ వద్ద ఫీల్డింగ్ చేస్తున్న అఫ్రిదీ వేగంగా పరిగెత్తాడు. ఆ సమయంలో అతని కుడి మోకాలికి గాయమైంది. తీవ్రమైన నొప్పితో బాధపడుతూ మైదానంలోనే కూలబడిన అఫ్రిదీ, ఆ తర్వాత ఫిజియో సాయంతో కుంటుకుంటూ డ్రెస్సింగ్ రూమ్‌కు వెళ్లాడు. అతను తన కోటా ఓవర్లను కూడా పూర్తి చేయలేకపోయాడు. ఈ ఏడాదిలో సిక్సర్ల వర్షం కురిపించిన తోపులు..ఇది కూడా చదవండి: లక్కీ ఛాన్స్ పట్టేసిన ఐపీఎల్ బుడ్డోడు.. టీమిండియా కెప్టెన్‌గా వైభవ్ సూర్యవంశీ.. తొలి మ్యాచ్ ఎప్పుడంటే?ప్రపంచకప్‌పై ప్రభావం.2026 ఫిబ్రవరి-మార్చి నెలల్లో భారత్, శ్రీలంక వేదికలుగా టీ20 ప్రపంచకప్ జరగనుంది. టోర్నీ ప్రారంభానికి కేవలం కొన్ని వారాల సమయం మాత్రమే ఉండటంతో, అఫ్రిదీ గాయం పాకిస్తాన్ అవకాశాలపై ప్రభావం చూపవచ్చు. అఫ్రిదీ ఇప్పటికే గతంలోనూ మోకాలి గాయంతో చాలా కాలం ఆటకు దూరంగా ఉన్నాడు. మళ్లీ అదే చోట గాయం కావడం ఆ జట్టు బౌలింగ్ విభాగంపై ఆందోళన పెంచుతోంది.బీబీఎల్‌లో పేలవ ప్రదర్శన.ఈ సీజన్ బిగ్ బాష్ లీగ్‌లో అఫ్రిదీ ఫామ్ అంత ఆశాజనకంగా లేదు. మెల్బోర్న్ రెనెగేడ్స్‌తో జరిగిన మొదటి మ్యాచ్‌లో ప్రమాదకరమైన బౌలింగ్ (బీమర్లు) చేసినందుకు అంపైర్లు అతడిని బౌలింగ్ నుంచి తప్పించారు. తాజా మ్యాచ్‌లో కూడా అతను 3 ఓవర్లలో 26 పరుగులు ఇచ్చి వికెట్ తీయలేకపోయాడు. ఇటు ఫామ్ లేమి, అటు గాయంతో సతమతమవుతున్న అఫ్రిదీ త్వరగా కోలుకోవాలని పాక్ బోర్డు కోరుకుంటోంది.పాకిస్తాన్ క్రికెట్ బోర్డ్ ప్రస్తు తం అఫ్రిదీ ఆరోగ్య పరిస్థితిపై వైద్యుల నివేదిక కోసం వేచి చూస్తోంది. ఒకవేళ గాయం తీవ్రత ఎక్కువగా ఉంటే, ప్రపంచకప్ కోసం పాక్ జట్టు ప్రత్యామ్నాయ బౌలర్ల కోసం వెతకాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది.

# గంభీర్‌కు పదవీ గండం హెడ్‌కోచ్ తొలగింపుపై ఊహాగానాలు



ముంబై: ఏడాది వ్యవధిలోనే స్వదేశంలో రెండు టెస్టు సిరీస్‌ల్లోనూ వైట్‌వాష్‌కు గురైన భారత జట్టు ప్రదర్శనపై బీసీసీఐ దిద్దుబాటు చర్యలకు ఉపక్రమించిందా? అందరూ వేలెత్తి చూపిస్తున్నట్టుగానే హెడ్‌కోచ్ గౌతం గంభీర్‌పై వేటు తప్పదా? పరిమిత ఓవర్ల ఫార్మాట్‌లో రాణిస్తున్నా టెస్టుల్లో విఫలమవుతున్న అతడిని ఆ ఫార్మాట్ నుంచి తప్పించి 'మెన్ ఇన్ బ్లూ'కు ఇద్దరు కోచ్‌ల సంస్కృతికి తెరతీయనుందా? అంటే అవుననే సమాధానం వినిపిస్తున్నది. నిరుడు న్యూజిలాండ్, కొద్దిరోజుల క్రితమే దక్షిణాఫ్రికా..భారత్‌ను భారత్‌లో వైట్‌వాష్ చేసి సంచలనం సృష్టించాయి. దీనికి తోడు టెస్టుల్లో కోచ్‌గా గంభీర్‌కు దారుణమైన రికార్డు ఉంది. అతడి హయాంలో భారత జట్టు 19 మ్యాచ్‌లు ఆడితే అందులో 7 మాత్రమే గెలిచి ఏకంగా పదింట్లో ఓడింది. రెండింటిని డ్రా చేసుకుంది. దక్షిణాఫ్రికాతో సిరీస్ ముగిసిన తర్వాత హెడ్‌కోచ్‌ను మార్చాలన్న డిమాండ్లు ఊపందుకున్న నేపథ్యంలో బీసీసీఐ.. సీవోఈ హెడ్ వీవీఎస్ లక్ష్మణ్‌ను సంప్రదించినట్టు తెలుస్తున్నది. అయితే అందుకు విముఖత వ్యక్తం చేసినట్టు బోర్డు వర్గాల సమాచారం.రెండు నెలల్లో తేలనున్న భవితవ్యంప్రస్తుతానికి హెడ్‌కోచ్ పదవికి వచ్చిన ముప్పేమి లేకపోయినా గంభీర్‌పై భారీ ఒత్తిడే ఉంది. టెస్టుల్లో భారత ప్రదర్శన నేపథ్యంలో వచ్చే ఏడాది భారత్‌లో జరుగబోయే ఐసీసీ టీ20 వరల్డ్ కప్ అతడికి అత్యంత కీలకం కానుంది. ఈ టోర్నీలో డిఫెండింగ్ చాంపియన్‌గా బరిలోకి దిగనున్న భారత్.. టైటిల్‌ను నిలబెట్టుకుంటేనే గంభీర్ కెరీర్ సాఫీగా సాగే అవకాశముంటుందని, లేదంటే బీసీసీఐ కూడా ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషిస్తుందని బోర్డు ప్రతినిధి ఒకరు తెలిపారు. ఇప్పటికే టీమ్‌ఇండియా డ్రెస్సింగ్‌రూమ్‌లో విభేదాలున్నాయని. . గంభీర్‌తో సీనియర్లకు పొసగడం లేదన్న ప్రచారమూ సాగుతున్న తరుణంలో టీ20 ప్రపంచకప్‌లో భారత్‌కు టైటిల్‌ను అందించడం గంభీర్ ముందున్న అతిపెద్ద సవాల్.

# టీమిండియా కెప్టెన్‌గా వైభవ్ సూర్యవంశీ



భారత క్రికెట్‌లో మరో సంచలనం నమోదైంది. కేవలం 14 ఏళ్ల వయస్సులోనే అందుకుబెట్టి రికార్డు సృష్టించిన బీహార్ కుర్రాడు వైభవ్ సూర్యవంశీ, ఇప్పుడు టీమ్ ఇండియా అండర్-19 జట్టు పగ్గాలను చేపట్టబోతున్నాడు. దక్షిణాఫ్రికాతో జరగనున్న కీలకమైన వన్డే సిరీస్ కోసం బీసీసీఐ జూనియర్ క్రికెట్ కమిటీ వైభవ్ సూర్యవంశీని కెప్టెన్‌గా ప్రకటించింది.వైభవ్ కెప్టెన్‌గా ఎందుకు?నిజానికి అండర్-19 ప్రపంచకప్ 2026 కోసం భారత జట్టుకు ఆయుష్ మ్హాత్రే కెప్టెన్‌గా, విహాన్ మల్హోత్రా వైస్ కెప్టెన్‌గా ఉన్నారు. అయితే, వీరిద్దరూ ప్రస్తుతం మణికట్టు గాయాలతో బాధపడుతున్నారు. ప్రపంచకప్ నాటికి వారు కోలుకోవాల్సి ఉండటంతో, ముందుగా జరిగే దక్షిణాఫ్రికా పర్యటనకు వీరిద్దరూ దూరం కావాల్సి వచ్చింది. ఈ నేపథ్యంలో, అద్భుతమైన ఫామ్‌లో ఉన్న వైభవ్ సూర్యవంశీకి జట్టు నాయకత్వ బాధ్యతలను బీసీసీఐ అప్పగించింది. ఆరోన్ జార్జ్ వైస్ కెప్టెన్‌గా వ్యవహరించనున్నారు.రికార్డుల వీరుడు సూర్యవంశీ: వైభవ్ సూర్యవంశీ పేరు ఇటీవల క్రికెట్ ప్రపంచంలో మారుమోగిపోతోంది.ఐపీఎల్ రికార్డ్: ఐపీఎల్ 2025 వేలంలో రాజస్థాన్ రాయల్స్ జట్టు వైభవ్‌ను రూ. 1.1 కోట్లకు కొనుగోలు చేసింది. దీనితో ఐపీఎల్ చరిత్రలో అత్యంత పిన్న వయస్సులో కాంట్రాక్ట్ దక్కించుకున్న ఆటగాడిగా అతను నిలిచాడు.బాల పురస్కారం: క్రికెట్ రంగంలో అతని ప్రతిభను గుర్తించిన భారత ప్రభుత్వం, ఇటీవల రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా 'ప్రధానమంత్రి రాష్ట్రీయ బాల పురస్కార్'తో అతడిని గౌరవించింది.సచిన్‌తో పోలిక: చిన్న వయస్సులోనే అసాధారణ బ్యాటింగ్ నైపుణ్యం కనబరుస్తున్న వైభవ్‌ను చూసి విశ్లేషకులు అతడిని 'మరో సచిన్ టెండూల్కర్' అని అభివరి?స్తున్నారు.దక్షిణాఫ్రికా పర్యటనకు భారత జట్టు: వైభవ్ సూర్యవంశీ (కెప్టెన్), ఆరోన్ జార్జ్ (వైస్ కెప్టెన్), వేదాంత్ త్రివేది, అభిజ్ఞాన్ కుందు (కీపర్), హర్వంశ్ సింగ్ (కీపర్), ఆర్ఎస్ అంబరీష్, కనిష్క్ చౌహాన్, ఖిలాన్ పటేల్, మహమ్మద్ ఏనన్, హెనిల్ పటేల్, డి దీపేష్, కిషన్ కుమార్ సింగ్, ఉద్ధవ్ మోహన్, యువరాజ్ గోహిల్, రాహుల్ కుమార్.వచ్చే ఏడాది జనవరి 15 నుంచి ఫిబ్రవరి 6 వరకు జింబాబ్వే, నమీబియా వేదికలుగా అండర్-19 ప్రపంచకప్ జరగనుంది. ఈ మెగా టోర్నీకి ముందు దక్షిణాఫ్రికా సిరీస్ భారత కుర్రాళ్లకు మంచి సన్నద్ధతను ఇస్తుంది. ముఖ్యంగా వైభవ్ సూర్యవంశీ తన నాయకత్వ పటిమను నిరూపించుకోవడానికి ఇది ఒక గొప్ప అవకాశం.

# ఈ బ్యాంకుల్లో మీకు అకౌంట్ ఉందా అయితే 2026లో మార్పులు జరగొచ్చు




కేంద్ర ప్రభుత్వం ఇప్పుడు ప్రభుత్వ రంగ బ్యాంకుల ( బ్యాంకులు) ఇమేజ్, విధి రెండింటినీ మార్చడానికి సన్నాహాలు చేస్తోంది. ప్రభుత్వం, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా () సహకారంతో 2026 నాటికి దేశంలోని ప్రభుత్వ రంగ బ్యాంకుల రూపురేఖలను పూర్తిగా మార్చే బ్లూప్రింట్ అభివృద్ధి చేస్తోందని సమాచారం. 2047 నాటికి అభివృద్ధి చెందిన భారతదేశం అనే లక్ష్యాన్ని సాధించడానికి, మన బ్యాంకులు దేశంలోనే కాకుండా ప్రపంచంలోని అతిపెద్ద బ్యాంకుల ముందు కూడా నిలబడాలని ప్రభుత్వం కోరుకుంటోంది. భారతదేశంలో ప్రస్తుతం 12 ప్రభుత్వ రంగ బ్యాంకులు ఉన్నాయి, కానీ ప్రపంచ పనితీరు విషయానికి వస్తే, మనం చాలా వెనుకబడి ఉన్నాం. ప్రస్తుతం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా () మాత్రమే ప్రపంచంలోని టాప్ 50 బ్యాంకులలో చోటు దక్కించుకుంది. ఆశ్చర్యకరంగా ప్రైవేట్ రంగ దిగ్గజం బ్యాంక్ కూడా ప్రపంచంలోని టాప్ 100 బ్యాంకుల జాబితాలో లేదు. ప్రభుత్వ దార్శనికత ఇప్పుడు స్పష్టంగా ఉంది. భారతదేశం భవిష్యత్తులో ఆర్థిక సూపర్ పవర్‌గా ఎదగాలంటే, ప్రధాన మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు నిధులు సమకూర్చగల పెద్ద బ్యాంకులు మనకు ఉండాలి. పెద్ద బ్యాంకులు ఎక్కువ మూలధనాన్ని కలిగి ఉంటాయి, ప్రపంచ మార్కెట్ షాక్‌లను తట్టుకోగలవు.బ్యాంకుల ఏకీకరణ గురించి చర్చించడం ఇదే మొదటిసారి కాదు. ఇది సుదీర్ఘ ప్రక్రియలో తదుపరి దశ. 2019-20 మెగా విలీనాలు దేశ ప్రభుత్వ రంగ బ్యాంకులను ఎలా మార్చాయో మీకు గుర్తుండే ఉంటుంది. ఆ సమయంలో ప్రభుత్వ రంగ బ్యాంకుల సంఖ్య 27 నుండి కేవలం 12కి తగ్గింది. ఓరియంటల్ బ్యాంక్, యునైటెడ్ బ్యాంక్ పంజాబ్ నేషనల్ బ్యాంక్ (%భాచీదీ%)లో విలీనం అయ్యాయి. సిండికేట్ బ్యాంక్ కెనరా బ్యాంక్‌లో భాగమైంది, అలహాబాద్ బ్యాంక్ ఇండియన్ బ్యాంక్‌లో విలీనం అయ్యాయి. అదేవిధంగా ఆంధ్రా, కార్పొరేషన్ బ్యాంక్ యూనియన్ బ్యాంక్‌లో విలీనం అయ్యాయి. అంతకుముందు 2017లో %బాదీ×% దాని అనుబంధ బ్యాంకులను విలీనం చేసింది, దీని ఆస్తులు రూ.44 లక్షల కోట్లకు చేరుకున్నాయి. కేంద్ర ప్రభుత్వం బ్యాంకులను విలీనం చేస్తే మీ బ్యాంక్ ఐఎఫ్ఎస్‌సీ కోడ్ మారుతుంది. ఆ మార్పులకు సిద్ధంగా ఉండండి.


# బ్యాంక్ అకౌంట్ ఎక్కువ కాలం వాడకుంటే అందులో అమౌంట్ ఏం అవుతుంది? బ్యాంకింగ్ రూల్స్ ఏం చెబుతున్నాయంటే?






మీరు మీ బ్యాంకు ఖాతాను సంవత్సరాలుగా ఉపయోగించకపోతే, దానిలో డబ్బును బ్యాంకులు తీసుకుంటాయా? ఒక వేళ మీకు మీ పాత అకౌంట్‌లో డబ్బులు తీసుకోవాలని అనుకుంటే తీసుకోవచ్చా? చాలా కాలం వాడలేదు కనుక ఏమైనా అడ్డంకులు వస్తాయా? అనేది ఇప్పుడు తెలుసుకునే ప్రయత్నం చేద్దాం. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అటువంటి ఇన్‌యాక్టివ్ బ్యాంకు ఉపసంహరించుకోవడానికి సులభమైన మార్గాన్ని అందించింది. దీని ద్వారా మీరు ఎటువంటి ఇబ్బంది లేకుండా మీ డిపాజిట్లను తిరిగి పొందవచ్చు.ఆర్‌బిఐ నిబంధనల ప్రకారం.. ఒక బ్యాంకు ఖాతాలో వరుసగా రెండు సంవత్సరాలు లావాదేవీలు జరగకపోతే, ఆ ఖాతా నిద్రాణమైన (డోర్మాంట్) వర్గంలోకి వస్తుంది. ఇంతలో 10 సంవత్సరాలకు పైగా డిపాజిట్ల కోసం ఎటువంటి క్లెయిమ్ చేయని ఖాతాలలో, బ్యాంకులు నిధులను ఆర్‌బిఐ డిపాజిటర్ ఎడ్యుకేషన్ అండ్ అవేర్‌నెస్ (డిఇఎ) నిధికి బదిలీ చేస్తాయి. అయితే ఈ డబ్బు ఎక్కడికీ పోదు. ఖాతాదారుడు లేదా వారి చట్టపరమైన వారసులు అవసరమైన పత్రాలతో బ్యాంకుకు దరఖాస్తు చేసుకోవడం ద్వారా ఎప్పుడైనా ఈ మొత్తాన్ని పొందవచ్చు. ప్రకారం మీకు అక్కడ ఖాతా లేకపోయినా లేదా అది మీ సాధారణ శాఖ కాకపోయినా, మీ బ్యాంకు శాఖకు వెళ్లండి. ఆధార్, పాస్‌పోర్ట్, ఓటరు కార్డ్ లేదా డ్రైవింగ్ లైసెన్స్‌తో సహా మీ పత్రాలను సూచించిన ఫారమ్‌తో పాటు సమర్పించండి. మీ పత్రాలు ధృవీకరించబడిన తర్వాత, మీకు వడ్డీతో సహా మీ డబ్బు తిరిగి ఇవ్వబడుతుంది. డిసెంబర్ 2025 వరకు దేశవ్యాప్తంగా ప్రతి జిల్లాలో క్లెయిమ్ చేయని ఆస్తి కోసం నిర్వహించబడే ప్రత్యేక శిబిరాలను మీరు సందర్శించవచ్చని తెలిపింది. పోర్టల్ ఉపయోగించి మీ పేరులో ఏవైనా క్లెయిమ్ చేయని డిపాజిట్లు ఉన్నాయా అని మీరు సులభంగా తనిఖీ చేయవచ్చు. దీని కోసం, మీ పేరు, బ్యాంక్ పేరు, నంబర్, పుట్టిన తేదీ వంటి అవసరమైన సమాచారాన్ని ఇవ్వాల్సి ఉంటుంది.

# కేవలం 3 గంటల్లోనే చెక్కు క్లియరెన్స్ నియమాన్ని వాయిదా వేసిన ఆర్బీఐ



మీరు బ్యాంకులో చెక్కును డిపాజిట్ చేయబోతున్నట్లయితే, కొన్ని గంటల్లో డబ్బు మీ ఖాతాకు చేరుతుందని ఆశిస్తున్నట్లయితే ఈ వార్త చాలా ముఖ్యమైనది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (%=దీ×%) చెక్ క్లియరెన్స్‌లో ఒక పెద్ద మార్పును తాత్కాలికంగా వాయిదా వేసింది. నూతన సంవత్సరం జనవరి 3, 2026 నుండి ఆశించిన "సూపర్‌ఫాస్ట్" చెక్ క్లియరెన్స్ ఇప్పుడు నిలిపివేస్తోంది. బుధవారం బ్యాంకులు తమ ప్రక్రియలను మెరుగుపరచుకోవడానికి మరింత సమయం అవసరమని %=దీ×% స్పష్టం చేసింది. అందువల్ల ప్రస్తుతానికి పాత వ్యవస్థ కొనసాగుతుంది. కానీ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆర్బీఐ తెలిపింది. చెక్ డిపాజిట్, నిర్ధారణ సమయాల్లో కూడా కొన్ని ముఖ్యమైన మార్పులను చేసింది. ఇది ప్రతి బ్యాంక్ కస్టమర్ తెలుసుకోవాలి.రెండవ దశ 3-గంటల ప్రణాళిక ఏమిటి?ఆర్బీఐ మొత్తం చెక్కు క్లియరింగ్ ప్రక్రియను పూర్తిగా హైటెక్‌గా మార్చడానికి సన్నాహాలు చేస్తోంది. దీనిని చెక్ ట్రంకేషన్ సిస్టమ్ (%జుూ%) అంటారు. ఫేజ్ 2 కింద ఈ నియమాన్ని అమలు చేయాలి. మీరు బ్యాంకు కౌంటర్‌లో చెక్కును డిపాజిట్ చేసిన తర్వాత బ్యాంకు దానిని పాస్ చేయడానికి లేదా రిజెక్ట్ చేయడానికి (తిరస్కరించడానికి) కేవలం మూడు గంటలు మాత్రమే ఉంటుంది. మీ చెక్కును కేవలం మూడు గంటల్లోనే ప్రాసెస్ చేయగలిగితే ఎంత సులభమో ఊహించుకోండి. బ్యాంక్ మూడు గంటల్లోపు స్పందించకపోతే, చెక్కు స్వయంచాలకంగా ఆమోదించబడినట్లుగా పరిగణించవచ్చు. నిధులు సెటిల్ చేస్తుంది బ్యాంకు. అయితే బ్యాంకులు ఇంకా ఈ స్థాయి తయారీకి చేరుకోలేదు. అందుకే ఆర్బీఐ ఈ నియమాన్ని తదుపరి నోటీసు వచ్చే వరకు వాయిదా వేసింది.జియోలో అతి చౌకైన ప్లాన్‌తో 11 నెలల వ్యాలిడిటీ.. బెనిఫిట్స్ ఇవే!దశ 1 వ్యవస్థ కొనసాగుతుందిఫేజ్ 2 వాయిదా వేసినప్పటికీ పాత రోజుల్లోకి తిరిగి వచ్చామని కాదు. అక్టోబర్ 4, 2025న ప్రారంభమైన ఫేజ్ 1 వ్యవస్థ మునుపటిలాగే కొనసాగుతుంది. ఫేజ్ 1లో బ్యాంకులు చెక్కును ఫోటోగ్రాఫ్ చేసి, వారి డేటాను డిజిటల్‌గా క్లియరింగ్‌హౌస్‌కు పంపాలి. పాత బ్యాచ్ సిస్టమ్ లాగా ఎక్కువసేపు వేచి ఉండటానికి బదులుగా, బ్యాంకులు చెక్కును అందుకున్న వెంటనే ప్రాసెస్ చేస్తాయి.కొత్త సమయాలు ఎలా ఉంటాయి?ఆర్బీఐ విండోలో చేసిన మార్పులను మీరు తెలుసుకోవడం ముఖ్యం. ఇప్పటి నుండి చెక్కును సమర్పించడానికి, ధృవీకరించడానికి సమయాలు ఈ కింది విధంగా ఉంటాయి.చెక్కు సమర్పణ: చెక్కు సమర్పణ సమయం ఇప్పుడు ఉదయం 9:00 గంటల నుండి మధ్యాహ్నం 3:00 గంటల వరకు ఉంటుంది. నిర్ధారణ/తిరస్కరణ: బ్యాంకులు ఉదయం 9:00 గంటల నుండి సాయంత్రం 7:00 గంటల మధ్య లోపాల కోసం చెక్కును నిర్ధారించవచ్చు లేదా తిరస్కరించవచ్చు. దీని అర్థం మీరు మధ్యాహ్నం 3:00 గంటలకు చెక్కును డిపాజిట్ చేస్తే, బ్యాంకుకు నిర?యం తీసుకోవడానికి సాయంత్రం 7:00 గంటల వరకు సమయం ఉంటుంది. రెండవ దశ నిర?యం ఎందుకు వాయిదా పడింది?కొత్త వ్యవస్థకు అనుగుణంగా బ్యాంకులకు ఎక్కువ సమ్మం అవసరమని ఆర్‌బిఐ చెబుతోంది. మూడు గంటల్లోపు చెక్కును ప్రాసెస్ చేయడం ఒక ముఖ్యమైన సవాలు. దీని కోసం బ్యాంకులు తమ సాఫ్ట్‌వేర్, సిబ్బంది పనితీరును గణనీయంగా పెంచుకోవాల్సి ఉంటుంది. ఎలాంటి ప్లాన్ లేకుండా అమలు చేస్తే సాంకేతిక సమస్యల కారణంగా కస్టమర్ చెక్కు ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. అందువల్ల ఆర్‌బిఐ బ్యాంకులు తమ హెూంవర్క్‌ను పూర్తి చేయడానికి ఎక్కువ సమయం ఇచ్చింది.


# ఫిల్మ్ ఛాంబర్ అధ్యక్షుడిగా నిర్మాత సురేష్ బాబు...

**'ప్రోగ్రెసివ్ ప్యానల్' ఘన విజయం**

**నూతన అధ్యక్షుడిగా ప్రముఖ నిర్మాత సురేష్ బాబు ఎన్నిక**

**మొత్తం 44 ఈసీ స్థానాల్లో 28 కైవసం చేసుకున్న ప్రోగ్రెసివ్ ప్యానల్**

**సి. కళ్యాణ్ నేతృత్వంలోని 'మన ప్యానల్'కు 15 స్థానాలు**




తెలుగు చలనచిత్ర వాణిజ్య మండలి (తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ – 2025–27 సంవత్సర కాలానికి జరిగిన ఎన్నికల్లో ప్రముఖ నిర్మాత డి. సురేశ్ బాబు అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. అగ్ర నిర్మాతలు అల్లు అరవింద్, దిల్ రాజు వంటి వారి మద్దతుతో బరిలోకి దిగిన 'ప్రోగ్రెసివ్ ప్యానెల్' ఈ ఎన్నికల్లో ఘన విజయం సాధించింది. నిర్మాతలు సి. కల్యాణ్, టి. ప్రసన్న కుమార్, చదలవాడ శ్రీనివాసరావు బలపరిచిన 'మన ప్యానెల్'పై... 'ప్రోగ్రెసివ్ ప్యానెల్' స్పష్టమైన ఆధిక్యతను ప్రదర్శించింది. హైదరాబాద్‌లోని ఫిల్మ్ నగర్‌లో ఉన్న ఫిల్మ్ ఛాంబర్ కార్యాలయంలో ఆదివారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. అనంతరం ఓట్ల లెక్కింపు చేపట్టి సాయంత్రానికి తుది ఫలితాలను ప్రకటించారు. మొత్తం 44 ఎగ్జిక్యూటివ్ కమిటీ (ఈసీ) స్థానాలకు గాను, 'ప్రోగ్రెసివ్ ప్యానెల్' ఏకంగా 28 స్థానాలను కైవసం చేసుకుని ఛాంబర్‌పై పట్టు సాధించింది. 'మన ప్యానెల్' 15 స్థానాలతో సరిపెట్టుకుంది. డిస్ట్రిబ్యూషన్ సెక్టార్‌లో ఒక స్థానం టైగా నిలిచింది. ప్రోగ్రెసివ్ ప్యానెల్ మెజారిటీ సాధించడంతో కీలక పదవులన్నీ ఆ ప్యానెల్ సభ్యులకే దక్కాయి. వైస్ ప్రెసిడెంట్‌గా నాగవంశీ, సెక్రటరీగా అశోక్ కుమార్, ట్రెజరర్‌గా ముత్యాల రాందాస్ ఎన్నికయ్యారు. డిస్ట్రిబ్యూషన్ సెక్టార్ వైస్ ప్రెసిడెంట్‌గా భరత్ చౌదరి, స్టూడియో సెక్టార్ వైస్ ప్రెసిడెంట్‌గా కిరణ్ బాధ్యతలు చేపట్టనున్నారు.

విభాగాల వారీగా చూస్తే, ఎగ్జిబిటర్స్ సెక్టార్‌లో 'ప్రోగ్రెసివ్ ప్యానెల్' పూర్తి ఆధిపత్యం చూపింది. ఈ విభాగంలోని 16 స్థానాలకు గాను 14 స్థానాలను గెలుచుకుంది. అయితే, ప్రొడ్యూసర్స్ సెక్టార్‌లో మాత్రం 'మన ప్యానెల్' 7 స్థానాలు గెలుచుకుని పైచేయి సాధించగా, ప్రోగ్రెసివ్ ప్యానెల్‌కు 5 స్థానాలు దక్కాయి.

తెలుగు చలనచిత్ర పరిశ్రమలోని నిర్మాతలు, డిస్ట్రిబ్యూటర్లు, ఎగ్జిబిటర్లు, స్టూడియో యజమానులతో కలిపి మొత్తం 3,355 మంది సభ్యులు ఈ ఎన్నికల్లో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ కొత్త కార్యవర్గం 2027 జులై వరకు బాధ్యతల్లో కొనసాగుతుంది.





# సినిమాలకు గుడ్ బై...

## విజయ్ సంచలన ప్రకటన

పూర్తి స్థాయి రాజకీయాలకే తన సమయం కేటాయిస్తానని వెల్లడి మలేషియాలో 'జన నాయగన్' ఆడియో వేడుకలో కీలక ప్రకటన 'జన నాయగన్' తన చివరి చిత్రమని స్పష్టం చేసిన దళపతి 2026 తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలే లక్ష్యంగా %ఎఖ% పార్టీతో ముందుకుతమిళ సూపర్‌స్టార్, 'దళపతి' విజయ్ తన సినీ జీవితానికి ముగింపు పలుకుతున్నట్లు అధికారికంగా ప్రకటించారు. పూర్తి స్థాయి రాజకీయాలపై దృష్టి పెట్టేందుకు నటన నుంచి తప్పుకుంటున్నట్లు స్పష్టం చేశారు. మలేషియాలోని కౌలాలంపూర్‌లో ఉన్న బుకిట్ జలీల్ నేషనల్ స్టేడియంలో, దాదాపు 90,000 మంది అభిమానుల మధ్య జరిగిన 'జన నాయగన్' చిత్ర ఆడియో విడుదల వేడుకలో ఆయన ఈ సంచలన ప్రకటన చేశారు.

ఈ సందర్భంగా విజయ్ మాట్లాడుతూ, ప్రజాసేవ కోసమే తాను ఈ కఠిన నిర్ణయం తీసుకున్నానని తెలిపారు. "నా కోసం థియేటర్లలో నిలబడిన అభిమానుల కోసం, రాబోయే 30-33 ఏళ్లు నేను నిలబడతాను. ఈ విజయ్ ఫ్యాన్స్ కోసమే నేను సినిమాను వదిలేస్తున్నాను" అని ఆయన భావోద్వేగంగా ప్రసంగించారు. తన మూడు దశాబ్దాల సినీ ప్రయాణంలో అభిమానులు అండగా నిలిచారని, వారి రుణం తీర్చుకుంటానని అన్నారు. "నేను ఇసుకతో చిన్న ఇల్లు కట్టుకుందామని సినిమాలోకి వస్తే, మీరంతా నాకు ఒక రాజమహల్ ఇచ్చారు. మీ అందరికీ నా కృతజ్ఞతలు" అని విజయ్ పేర్కొన్నారు. హెచ్. వినోద్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'జన నాయగన్' తన 69వ మరియు చివరి చిత్రమని విజయ్ ఈ వేదికగా తేల్చిచెప్పారు. అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తున్న ఈ సినిమా 2026 జనవరి 9న విడుదల కానుంది.

విజయ్ ఈ ఏడాది ఫిబ్రవరి 2న 'తమిళగ వెట్రి కళగం' (%ఎఖ%) పేరుతో రాజకీయ పార్టీని స్థాపించిన విషయం తెలిసిందే. 2026లో జరగబోయే తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయడమే లక్ష్యంగా ఆయన పార్టీ కార్యకలాపాలను ముమ్మరం చేశారు. ఈ ప్రకటనతో ఆయన పూర్తి సమయం రాజకీయ నేతగా మారనుండటం తమిళనాడు రాజకీయాల్లో ఆసక్తిని రేపుతోంది.




# మన శంకర వరప్రసాద్ గారు నుండి స్పెషల్ పోస్టర్..

సంక్రాంతి రేసులో మెగాస్టార్ చిరంజీవి స్పీడ్ మరింత పెంచారు. అనిల్ రావిపూడి దర్శకత్వంలో తెరకెక్కుతున్న మాస్ ఎంటర్టైనర్ 'మన శంకరవరప్రసాద్ గారు' పై ఇప్పటికే ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. విడుదలకు సమయం దగ్గరపడుతుండటంతో చిత్ర యూనిట్ ప్రమోషన్లను దూకుడు పెంచింది. తాజాగా మూవీ రిలీజ్‌కి కేవలం 15 రోజుల సమయం మాత్రమే ఉందని తెలియజేస్తూ ప్రత్యేక పోస్టర్ విడుదల చేసింది. ఇందులో చిరు కొబ్బరి బోండం తాగుతూ స్టైలిష్ లుక్‌లో కనిపించారు. ఈ పోస్టర్ మెగా ఫ్యాన్స్‌ని ఎంతగానో ఆకట్టుకుంటుంది. చిరు ఫ్యాన్స్ ఈ పోస్టర్‌ని సోషల్ మీడియాలో తెగ షేర్ చేస్తున్నారు. ఇక ఇదిలా ఉంటే అమెరికాలో ఈ సినిమా బుకింగ్స్ అధికారికంగా ఓపెన్ చేసినట్లు మేకర్స్ ఇటీవల ప్రకటించారు. ఈ చిత్రానికి సంబంధించిన యూఎస్ ప్రీమియర్స్ జనవరి 11న అత్యంత గ్రాండ్‌గా నిర్వహించనున్నారు. సంక్రాంతి పండుగకు ముందే బాక్సాఫీస్ బజ్ స్టార్ట్ కావాలనే ఉద్దేశంతో మేకర్స్ ఈ ప్లాన్ చేశారు. పండగ మూడ్‌ను సెట్ చేసేలా ప్రీమియర్స్‌ను డిజైన్ చేయడంతో ఓవర్సీస్‌లో సినిమాపై క్రేజ్ మరింత పెరిగింది. ప్రముఖ డిస్ట్రిబ్యూషన్ సంస్థ సరిగామ సినిమాస్ ఈ చిత్రాన్ని విదేశాల్లో భారీ స్థాయిలో రిలీజ్ చేస్తోంది. . అనిల్ రావిపూడి మార్క్ కామెడీకి చిరంజీవి మాస్ ఇమేజ్, కామెడీ టైమింగ్ కలిస్తే వచ్చే ఎంటర్‌టైన్‌మెంట్‌పై ట్రేడ్ వర్గాల్లోనూ భారీ అంచనాలు ఉన్నాయి. 'వాల్తేరు వీరయ్య' తర్వాత చిరంజీవి నుంచి వస్తున్న పక్కా కమర్షియల్ ఎంటర్టైనర్ కావడంతో ఈ సినిమాపై బజ్ మామూలుగా లేదు. సాహు గారపాటి, సుస్మిత కొణిదెల ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. భీమ్స్ సిసిరోలియో అందించిన సంగీతం ఇప్పటికే మాస్ ఆడియెన్స్‌ను ఆకట్టుకుంటోంది. ఇప్పుడు ఓవర్సీస్ బుకింగ్స్ ఓపెన్ కావడంతో రికార్డుల వేట మొదలైనట్లే అని అభిమానులు భావిస్తున్నారు. జనవరి 11న ప్రీమియర్స్‌తోనే సినిమా రేంజ్ ఏంటో తేలిపోతుందని ట్రేడ్ విశ్లేషకులు అంటున్నారు.





# డీసెంట్ టాక్‌తో దూసుకెళ్తున్న 'ఛాంపియన్'

## 10 కోట్ల దిశగా స్పోర్ట్స్ డ్రామా

యంగ్ హీరో రోషన్ మేక హీరోగా నటించిన లేటెస్ట్ స్పోర్ట్స్ డ్రామా 'ఛాంపియన్' బాక్సాఫీస్ వద్ద నిలకడగా పరుగులు పెడుతోంది. విడుదలైన మొదటి రోజు మిక్స్‌డ్ టాక్ వచ్చినప్పటికీ, ఆ తర్వాత వర్డ్ ఆఫ్ మౌత్‌తో కలెక్షన్లు మెరుగుపడ్డాయి. మూడు రోజుల్లోనూ డీసెంట్ వసూళ్లు సాధిస్తూ సినిమాపై మంచి బజ్ కొనసాగుతోంది. మూవీ టీం వెల్లడించిన వివరాల ప్రకారం, 'ఛాంపియన్' చిత్రం మూడు రోజుల్లో ప్రపంచవ్యాప్తంగా రూ. 8.89 కోట్లకు పైగా గ్రాస్ వసూళ్లు సాధించింది. ఈ సందర్భంగా "ఛాంపియన్ థియేటర్లలో అదే జోష్ కొనసాగిస్తోంది" అంటూ స్పెషల్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఫస్ట్ డే ప్రపంచవ్యాప్తంగా రూ. 4.50 కోట్లు, రెండో రోజు రూ. 2.40 కోట్లు రాబట్టిన సినిమా, మూడో రోజు కూడా అదే స్థాయిలో కలెక్షన్లు నమోదు చేసింది. వీకెండ్ ముగిసేలోగా లేదా సోమవారం నాటికి రూ. 10 కోట్ల మార్క్ దాటే అవకాశాలు ఉన్నాయని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఈ చిత్రంలో రోషన్ సరసన అనస్వర రాజన్ హీరోయిన్‌గా నటించగా, వీరిద్దరికీ ఇదే తొలి సినిమా కావడం విశేషం. ప్రదీప్ అద్వైతం దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో, ఒకప్పటి హీరో నందమూరి కళ్యాణ్ చక్రవర్తి 'రాజి రెడ్డి' పాత్రలో ఆకట్టుకున్నారు. అలాగే అర్చన, కోవై సరళ, వెన్నెల కిశోర్, నరేష్, ప్రకాష్ రాజ్, రచ్చ రవి, హైపర్ ఆది, సంతోష్ ప్రతాప్ వంటి నటులు కీలక పాత్రల్లో కనిపించారు. జీ స్టూడియోస్ సమర్పణలో, స్వప్న సినిమాస్, ఆనంది ఆర్ట్ క్రియేషన్స్, కాన్సెప్ట్ ఫిలిం బ్యానర్లపై ఈ సినిమాను నిర్మించారు. నిర్మాతగా స్వప్న దత్ వ్యవహరించారు. సంగీతం మిక్కీ జే మేయర్ అందించగా, ఆయన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్‌కు మంచి స్పందన వస్తోంది. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత కూడా హైదరాబాద్ సంస్థానం నిజాం నిరంకుశ పాలనలో ప్రజలు భయంతో బతుకుతున్న కాలం నేపథ్యంలో కథ నడుస్తుంది.

# నా కులం చూసి హీరోగా తీసేశారు : రవికృష్ణ



సీరియల్ నుంచి సినిమాల్లోకి వచ్చిన నటుడు రవికృష్ణ. మొగలిరేకులు సీరియల్‌తో బుల్లితెరకు పరిచమైన రవికి బిగ్‌బాస్ షోతో మరింత గుర్తింపు వచ్చింది. షో నుంచి బయటకు వచ్చిన తర్వాత సినిమా చాన్స్‌లు వచ్చాయి. విరూపాక్ష సినిమా రవి కెరీర్‌ని మలుపు తిప్పింది. ఆ తర్వాత రవి వరుస సినిమాలతో దూసుకెళ్తున్నాడు. ఇటీవల విడుదలైన దండోరాలో కీలక పాత్ర పోషించాడు. కులం నేపథ్యంలో తెరకెక్కిన ఈ చిత్రంలో రవి..తక్కువ కులానికి చెందిన యువకుడిగా నటించాడు. అగ్ర కులానికి చెందిన అమ్మాయితో ప్రేమలో పడి.. ఆమె కులం వాళ్ల చేతిలో హత్యకు గురవుతాడు. సినిమా ప్రేక్షకులు రవి నటనపై ప్రశంసలు కురిపిస్తున్నారు. అయితే ఇలాంటి పాత్రల్లో నటించే అవకాశం కోసం చాలా కష్టపడాల్సి వచ్చిందంటున్నారు రవి. దండోరా సినిమాలో మాదిరే తాను కూడా కుల వివక్షకు గురయ్యాడట. తన కులం చూసి సినిమా చాన్స్‌లు ఇవ్వలేదట. తాజాగా ఓ యూట్యూబ్ చానల్‌కి ఇచ్చిన ఇంటర్వ్యూలో? రవి తన కెరీర్ ప్రారంభంలో ఎదురైన ఇబ్బందుల గురించి వివరించాడు. 'మాది విజయవాడ. మిడిల్ క్లాస్ ఫ్యామిలీ నుంచి వచ్చాను. నా కంటే ముందు మా ఫ్యామిలీ నుంచి ఒక్కరు కూడా ఇండస్ట్రీలోకి రాలేదు. నాకు సినిమాలంటే పిచ్చి. కానీ ఇండస్ట్రీ ఎక్కడ ఉంటుందో కూడా తెలియదు. ఇంటర్ పూర్తయ్యాక సినిమాల్లోకి వెళతా అంటే..ఇంట్లో తిట్టారు. దీంతో డిగ్రీ చేసి.. సినిమాల్లోకి వచ్చాడు. సినిమా ఇండస్ట్రీ హైదరాబాద్‌లో ఉంటుందని తెలియక..చెన్నై వెళ్లాను. అక్కడ ఓ సీరియల్‌కి అసిస్టెంట్ డైరెక్టర్‌గా పని చేశా. కొన్నాళ్ల తర్వాత వాళ్లే ఓ తెలుగు సీరియల్ చేస్తే..అందులో నటించాడు. అది మూడు నెలలకే ఆగిపోయింది. ఆ తర్వాత తెలుగు ఇండస్ట్రీ హైదరాబాద్‌లో ఉంటుందని తెలుసుకొని.. ఇక్కడకు వచ్చాడు. మా మేనత్త వాళ్ల ఇంట్లో ఉంటూ.. అవకాశాల కోసం తిరిగాను.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District -500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613